


దేశ సౌభాగ్యమంతా యువజనుల చేతుల్లోనే ఉంది

- సర్దార్ వల్లభాయ్ పటేల్


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900


సంపుటి : 1 | సంచిక : 70 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (28-11-2021) | పేజీలు : 11

/ janaswaramNEWS / 9642067900


## హైకోర్టు నుంచి తప్పించుకోవడానికి హడావిడి నిర్ణయం

**- మూడు రాజధానుల ఏర్పాటు, సి.ఆర్.డి.ఏ.రద్దు బిల్లులను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం**

**- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్**

**అమరావతి, (జనస్వరం) :** ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మరింత స్పష్టతతో కొత్త బిల్లును సభలో ప్రవేశపెడతామని చెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రజలను మరింత గందరగోళంలోకి నెట్టేశారని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. రాజధాని అమరావతికి సంబంధించి 54 కేసులలో చురుకుగా హైకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఓటమి తప్పదని భావించిన జగన్ రెడ్డి ప్రభుత్వం తాత్కాలికంగా కోర్టు నుంచి తప్పించుకోడానికి బిల్లులను రద్దుకు ఉపక్రమించిందని ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా భావిస్తున్నారు. కోర్టు తీర్పుతో ఈ గందరగోళానికి తెరపడుతుందని భావిస్తున్న తరుణంలో జగన్ రెడ్డి ప్రభుత్వం మరో కొత్త నాటకానికి తెర తీసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి ఏడున్నర ఏళ్ళు అవుతున్నా రాజధాని ఎక్కడుంటుందో తెలియని స్థితికి ఈ పాలకులు తీసుకువచ్చారు. వికేంద్రీకరణతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని వివిధ రాష్ట్రాలను



ఉదాహరణగా చిలకపలుకు పలుకుతున్న పాలకులు ఏ రాష్ట్రంలోనూ రెండు మూడు రాజధానులు లేవన్న సంగతిని విస్మరించారు. మూడు రాజధానులు ఏర్పాటుతోనే అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందన్న భ్రమలోనే వైసిపి పెద్దలు మునిగి తేలుతున్నారు. రాజధానిగా అమరావతి ఏర్పాటుపై శాసనసభలో నాడు జరిగిన చర్చలో నాటి ప్రతిపక్ష నేతగా పాల్గొని ప్రసంగించిన జగన్ రెడ్డి తాను ఆనాడు ఏమి చెప్పారో అందుకు భిన్నంగా మాట్లాడుతున్నారు. 33 వేల ఎకరాలలో రాజధాని నిర్మించాలంటే మౌలిక వసతులకు తక్కువలో తక్కువ లక్ష కోట్లు అవసరమవుతాయని, అది వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారమని, మహారాష్ట్ర రాజధాని ముంబై కూడా ఇంత విస్తీర్ణంలో లేదని ఇప్పుడు చెబుతున్న జగన్ రెడ్డి కనీసం 30 వేల ఎకరాలలో కన్నా తక్కువలో రాజధాని ఏర్పాటు చేయరాదని, నాడు అసెంబ్లీలో చెప్పిన మాటలు అధికారంలోకి రాగానే మరచిపోయారు. రాజధాని కోసం రోడ్డెక్కిన రైతులను మందడం, రాయపూడి, చదలవాడ లాంటి చోట్ల లాఠీ ఛార్జీలు చేసి భయోత్పాతానికి గురిచేశారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులపై 3వేలకు పైగా కేసులుపెట్టారు. మహిళలపై కూడా కేసులు పెట్టి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పారు. ఉద్యమంలో ఉన్న ఎస్సిలపై ఎస్సిలతోనే ఫిర్యాదులు చేయించి అట్రాసిటీ కేసులు బనాయించి వికృత చర్యలకు పాల్పడ్డారు. అమరావతి పై రాష్ట్రంలో ఉన్న రాజకీయ పక్షాలన్నీ ఒకే రాజధాని చాలని ఒకే మాటపై నిలవగా ఒక్క వైసిపి. మాత్రమే మూడు రాజధానుల పాట పాడుతోంది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాలను

మిగతా 3లో...

## జగన్ రెడ్డి.. వర్క్ ఫ్రం హోం సీఎం

**- ప్రజలు కష్టాలుపడుతుంటే ఏరియల్ సర్వే చేసి వెళ్ళిపోయారు**

**- జనసేన బృందాలు బాధితుల సేవలో ఉన్నాయి**

**- తిరుపతి విమానాశ్రయంలో మీడియాతో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్**



**తిరుపతి, (జనస్వరం) :** భారీ వర్షాలు, వరదలతో ప్రజలు కష్టాల్లో ఉంటే ప్రభుత్వం నుంచి పలకరించే దిక్కు లేకుండా పోయిందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇల్లు కదలరు.. ఆయన వర్క్ ఫ్రం హోం ముఖ్యమంత్రి అన్నారు. ఏ మాత్రం పరిపాలనా దక్షత లేని వ్యక్తిగా జగన్ రెడ్డి తయారయ్యారని చెప్పారు. జల విలయం వల్ల నష్టపోయిన చిత్తూరు, కడప జిల్లాల్లో పర్యటించేందుకు మంగళవారం నాదెండ్ల మనోహర్ తిరుపతికి చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడారు,

మిగతా 3లో...


ఈ ప్రభుత్వానికి ఇంగిత జ్ఞానం ఉందా.. ఏడుస్తుంటే..ప్రకటనలా? 3లో

ప్రజలను, రైతాంగాన్ని ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలం 4లో

అర్చక పదవికి నోటరీ చేయిస్తే అది సక్రమం అయిపోతుందా..? 5లో

కూతలేరు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి 6లో


## రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసిన సీఎం

**అనంతపురం జిల్లా జనసేన నాయకులు**



**అనంతపురం (జనస్వరం) :** సీఎం వై.ఎస్ జగన్ రెడ్డి ప్రజలు కష్టాల్లో ఉంటే గాలికొదిలేశారని.. వరద బాధితులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అనంత జిల్లా జనసేన నాయకులు మండిపడ్డారు. మంగళవారం స్థానిక సప్తగిరి సర్కిల్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత వారం నుంచి కురుస్తున్న అకాల వర్షాల బీభత్సానికి అతలాకుతలమైన పంటల్లో ముఖ్యంగా వరి, వేరుశనగ, మిరప, పత్తి పంటలు పూర్తిగా నీట మునిగిపోయాన్నారు. దీని వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు

మిగతా 3లో...

## వన్నెపూడి గ్రామానికి కరెంటు కష్టాలు !



**పిఠాపురం, (జనస్వరం) :** తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలు మండల పరిధి గ్రామమైన వన్నెపూడిలో ప్రజలు కరెంట్ కష్టాలతో సతమతమవుతున్న అధికారులు పట్టనట్టుగా వ్యవహారిస్తున్నారని, ఈ సమస్యను గ్రామ చేరువులో జనసేన కార్యకర్తలు ఏర్పాటు చేసిన వనభోజనాలు కార్యక్రమానికి విచ్చేసిన జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ మాకినీడి శేషకుమారి దృష్టికి స్థానిక జనసైనికులు తీసుకుని రాగా హుటాహుటిన గ్రామ పర్యటన చేసి కరెంటు గురించి గ్రామస్తులు పడుతున్న

మిగతా 3లో...

## రైతులను ఆదుకోవాలి

**ఎమ్మిగనూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇంఛార్జ్ రేఖగౌడ్**



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** కర్నూలు జిల్లాలో తీవ్ర వర్షాలకు చేతికి వచ్చిన పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ జనసేనపార్టీ రేఖ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధి లోని గోనెగండ్ల, నందవరం, పరిసర గ్రామాల్లో బుధవారం రోజు పంట పొలాల దగ్గర రైతులను నేరుగా కలిసి నష్టపోయిన పంటల గురించి తెలుసుకున్నారు. అనంతరం రేఖగౌడ్ మాట్లాడుతు రాళ్ళదొడ్డి, గోనెగండ్ల, జగ్గపురం, రైతులు వేసిన మిర్చి పంటలు అధిక వర్షాలకు దెబ్బతిని కొందరు రైతులు బోరున

మిగతా 3లో...

## ఎడిటోరియల్

# రాజధానిపై రంగుల ప్రభుత్వం దాడి

చంద్రబాబు ఏమో 5 ఏళ్ళు గ్రాఫిక్స్ ప్రజలకు చూపించి రాజధానిని తాత్కాలికం చేశాడు. జగన్ ఏమో తమ స్వార్థ ప్రయోజనాల కోసం 3 రాజధానులు అంటూ తప్పుల తడక బిల్లు పెట్టి చేతులెత్తేశాడు. చివరికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు రాజధాని అంటూ ఏది లేకుండా చేశారు. అసలు ఈ దుస్థితి గల కారణాలు ఎంటి? దాని గురించి క్లుప్తంగా మాట్లాడుకుందాం

అమరావతి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గుర్తిస్తూ అసెంబ్లీలో ప్రకటన చేశారు. దానిని ఇప్పటి ముఖ్యమంత్రి, అప్పటి ప్రతిపక్ష నేత జగన్ రెడ్డి "అందరికీ అనుకూలంగా ఉంటుంది, రాజధానిగా అమరావతి మాకు సమ్మతమేనని" చంద్రబాబు గారి నిర్ణయాన్ని ఆహ్వానించారు. నిజానికి అమరావతి భూములు చాలా సారవంతమైన భూములు. సంవత్సరంలో మూడు పంటలు పండే బంగారు భూములు. తెలుగు దేశం ప్రభుత్వం భూములను లాక్కుంది. దాదాపు 33000 వేల ఎకరాల భూమిని ప్రజల నుండి లాక్కున్నారు. అమరావతి అద్భుతంగా కడతామని, సింగపూర్ తరహా నగరంగా మారుస్తామని, ప్రపంచంలోనే అత్యంత గొప్ప నగరాలుగా తీర్చిదిద్దుతాం అని కోతలు కోశారు. ఐదేళ్లు కాలయాపన చేశారు. సినిమా వాళ్ళను ఇతర దేశాల్లో ఇంజనీర్లను పిలిచి ఆకృతులు తయారు చెయ్యమని కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. కానీ చేసింది శూన్యం. ఇన్సైడ్ ట్రేడింగ్ జరిగిందని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. అట్టహాసంగా పునాది కార్యక్రమం చేసి, ప్రధానిని పిలిపించారు. ప్రజల దగ్గర ఇటుకల కోసం డబ్బును సేకరించారు. ఇతర విరాళాలు సేకరించి పెట్టుకున్నారు. ఎన్నికలు వస్తున్నాయి అనగా పనులు ప్రారంభించారు. ఎన్నికల్లో ప్రజలకు డబ్బు పంచడానికి పసుపు కుంకుమ పేరిట డబ్బును ఇవ్వడానికి అమరావతి బాండ్లు అమ్మి, తాకటు పెట్టి డబ్బు పంచారు. ఎన్నికల్లో ఓడిపోయారు. ఇప్పుడు ప్రస్తుతం గురించి మాట్లాడుకుందాం. వైసీపీ ప్రభుత్వం అమరావతిని ఎలా చంపేస్తోందో చూద్దాం.

**1. వైసీపీ ద్వంద వైఖరి: వైసీపీ 151 సీట్లతో గెలిచింది.**

గెలిచిన తర్వాత రాష్ట్ర రాజధాని మారుస్తామని, దొనకొండ లో ఏర్పాటు చేస్తామని తరచూ విలేఖరుల సమావేశాలు పెట్టింది. స్వయంగా మంత్రులు, ఎమ్మెల్యేలు అమరావతి రాజధానిగా ఉండదని స్పష్టం చేస్తూ వచ్చారు. నిలకడలేని జగన్ రెడ్డి ప్రభుత్వ విధానాల వలన రాజధానికి ఆర్థిక సహకారం నుండి ప్రపంచ బ్యాంక్, ఆసియన్ బ్యాంక్ లు ఉపసంహరించుకున్నాయి. మొన్నటికి మొన్న సింగపూర్ ప్రభుత్వం కూడా వెళ్లిపోయింది. జగన్ రెడ్డి విధానాల వలన రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బతింది. ఆర్థికంగా రాష్ట్రానికి చాలా నష్టం జరిగింది. ఆరోజు అసెంబ్లీలో తీర్మానం చేసినప్పుడు తమకు సమ్మతం అని చెప్పిన జగన్ రెడ్డి గారు ప్రభుత్వంలోకి రాగానే రాజధానిని మారుస్తాం అనడం ద్వంద వైఖరి కనపడుతోంది.

**2.సౌత్ ఆఫ్రికా స్ఫూర్తి :**

సౌత్ ఆఫ్రికాలో మొదట ఇలాంటి మూడు నగరాలు, మూడు రాజధానులుగా చేసి అభివృద్ధి చెయ్యాలి, జరుగుతుందని భావించారు. కానీ, అలా అభివృద్ధి జరగలేదని స్వయంగా ఆదేశపు ప్రధాన మంత్రి గారే చెప్పారు. అలా ఒక విఫల ప్రయోగాన్ని స్ఫూర్తి తీసుకోవడం వెనుక ఉన్న ఆలోచనలు ఎంటి?

**3. మూడు రాజధానులు ప్రయోగం వలన కలిగే నష్టాలు, కష్టాలు:**

రాజధానిని మూడుగా విభజిస్తూ అమరావతిలో అసెంబ్లీ, విశాఖలో పాలన రాజధాని, కర్నూల్‌లో హైకోర్టుగా అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపారు.

**పాలన పరమైన సమస్యలు :** అసెంబ్లీ ఒకచోట, మిగతా అధికారులు అంత విశాఖలో ఉంటే పాలన పరమైన సమస్యలు ఎన్నో వస్తాయి. అన్ని ఒకే చోట ఉంటేనే పనులు అవ్వడంలో ఎంతో జాప్యం జరుగుతోంది. మరి అసెంబ్లీ ఒకచోట, మిగతా అధికారులు ఇంకొక చోట ఉంటే పరిస్థితి ఎంటి? ప్రతి మంత్రి కింద ఒక విభాగం ఉంటుంది. మంత్రి అమరావతిలో ఉండి, ఆ విభాగంలోని మిగతా అధికారులు విశాఖలో ఉంటే పాలన ఎలా కుదురుతుంది? ఇది అసలు సాధ్యమేనా? కుటుంబంలో తండ్రి ఒకచోట ఉంటూ, తల్లి ఇంకొక చోట, పిల్లలు తలోక చోట ఉంటే అది ఎలా ఉంటుందో ఇదికూడా అలానే ఉంది.

**ఆర్థిక పరమైన సమస్యలు :** ప్రస్తుత జగన్ రెడ్డి వారానికి ఒక్కసారి నాంపల్లి కోర్టుకు వెళ్లి రావాలంటే 60 లక్షల ప్రజాధనం ఖర్చు అవుతుంది. మరి అమరావతికి, విశాఖకు తిరగాలి అంటే ఎంత ఖర్చు అవుతుంది? మళ్లీ అదనంగా వ్యక్తిగత కేసులు మళ్లీ, ఇలా తిరుక్కుంటూ ఉంటే పరిపాలన ఏమాత్రం చేస్తారు? అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు అమ రావతికి, విశాఖకు తిరగాలి అంటే ప్రభుత్వానికి ఎంత ఖర్చు వస్తుంది? ఖర్చుతో పాటు సమయం ఎక్కువ తీసుకోవాల్సి ఉంటుంది. అధికారులు తిరగ డానికి సరిపోతే పనులు ఎప్పుడు చేస్తారు?

**భూ సేకరణ :** విశాఖలో, కర్నూల్ లో మిగతారెండు రాజధానులు కట్టాలి అంటే భూమి అవసరం. భూసేకరణ చేయాలి. ప్రభుత్వానికి మళ్లీ భారం. ఇప్పటికే భూసేకరణ చేసిన భూములలో రాజధానికి కట్టడానికి నిధులు లేవని స్వయంగా ఆర్థిక మంత్రి గారే పాత్రికేయ ముఖంగా చెప్పారు. మరి ఇప్పుడు అక్కడ భూసేకరణ చెయ్యాలి అంటే నిధులు ఎక్కడ నుండి తెస్తారు? ప్రస్తుతం అప్పుల్లో ఉన్న రాష్ట్రం మళ్లీ అంతటి భారాన్ని మోయగలదా? జీతాలు ఇవ్వలేక, గడవక విశాఖలో నాలుగు వేల ఎకరాల ప్రభుత్వ భూములను వేలం వేయాల్సిన దుస్థితిలో ఉన్న ప్రభుత్వం కొత్తగా రాజధాని కట్టడానికి నిధులు ఎక్కడ నుండి తెస్తారు? భూసేకరణ నిధుల పరిస్థితి ఎంటి? ఇప్పటికే ఈ ఆరు నెలల్లోనే 32 వేల కోట్ల అప్పులు చేశారు. అప్పుల పరిధి కూడా అయిపోయింది. ఈ సమయంలో ఇలాంటి నిర్ణయం ఎంత వరకు సమంజసం? సౌత్ ఆఫ్రికా అనేది ఒక దేశం, ఆంధ్రప్రదేశ్ ఒక రాష్ట్రం ఈ రెంటికీ చాలా తేడా ఉంది. ఈ తేడా తెలియకుండా ఏమి పరిపాలిస్తారు? ఇదంతా ఒకఎత్తయితే అక్కడ ఉన్న పంట పొలాలను ఇవ్వాలి. పంటలు బాగా పండే భూములు ఇస్తే అన్నదాతల పరిస్థితి ఎంటి? ఇప్పటికే 33 వేల ఎకరాల భూమిని ఇచ్చిన రైతుల భవిష్యత్తు ఎంటి? ఇవేమీ ఆలోచించకుండా ఉన్నపళంగా రాజధాని మారుస్తాం. మూడు ముక్కలు చేస్తాం అనడం వైసీపీ ప్రభుత్వం యొక్క అవగాహన, అనుభవ రాహిత్యం తెలుపుతోంది. న్యాయ్యవస్థ, కార్యనిర్వహక వ్యవస్థ, అసెంబ్లీ ఇవన్నీ కలిపితే నే ఒక పూర్తి ప్రభుత్వం. ఇలా ఒక్కొక్కటి విభజించి ఒక్కో చోట పెడితే ప్రభుత్వం సక్రమంగా ఎలా నడుస్తుంది? విధానాలు చేసేటప్పుడు చాలా వ్యవహారాలు ఆలోచించి చెయ్యాలి. కానీ నేడు 52 మంది ఖరీదైన ప్రభుత్వ సలహాదారులను నియమించుకుని జగన్ రెడ్డి గారు చేస్తున్న విధానాలు వ్యవస్థను నాశనం చేసేలా ఉన్నాయి. అమరావతి సంగతి ఏంటి? ఇప్పటికే 33000 వేల పంట భూములను లాక్కున్నారు. మరి వాటిని ఏమి చేస్తారు? రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ఏమి సమాధానాలు చెప్పగలరు? అమరావతిలో ఇన్సైడ్ ట్రేడింగ్ జరిగిందని, అవినీతి తారాస్థాయిలో ఉంది అని పుస్తకాలు రాశారు మరి ఎందుకు విచారించి తప్పు చేసిన వారిని అరెస్ట్ చెయ్యడం లేదు? టీడీపీ వాళ్లు అమరావతిలో దోచుకున్నారు. మేము విశాఖలో, కర్నూల్ లో దోచుకుంటాము అనే ఆలోచనలు ఉన్నారా? నిన్నా మొన్నటి వరకు కూడా అవినీతి జరిగింది అనే అంటున్నారుగాని దాన్ని ఎందుకు నిరూపించే ప్రయత్నాలు చెయ్యడం లేదు? లోలోపల ఇద్దరు ఒకటే, ఒక నిష్పత్తిలో పంచుకున్నారు అనేనా?

**ఆర్థిక భారం :** ఉన్న రాజధానినే కట్టలేని వాళ్ళు, కొత్త రాజధానులు ఎలా కడతారు? మనల్ని చూసి ఏ బ్యాంకు అప్పులు, లోన్లు ఇవ్వదు మరి ఎలా కడతారు? అప్పులు చేసి పప్పు బెల్లాలు పంచినట్లూ పంచుతున్నారు తప్ప ఆర్థికాభివృద్ధికి యే మాత్రం కృషి చేస్తున్నారు? ఆర్థికాభివృద్ధి లేని చోట ఆర్థిక వ్యవస్థ స్థితి బాగుండదు. అలాంటి వాళ్లకు యే బ్యాంకు లోనూ ఇవ్వదు. కాబట్టే వచ్చిన రెండు ప్రపంచ స్థాయి బ్యాంకులు వెళ్లిపోయాయి. సింగపూర్ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. నిలకడ లేని ప్రభుత్వ విధానాల వలన పెట్టుబడులు కూడా రావు. వైసీపీ ప్రభుత్వం ఇప్పటికీ ఏర్పడి 6 నెలలు అవుతోంది కానీ ఒక పెట్టుబడి కూడా రాలేదు. ఇటువంటి పరిస్థితుల్లో రాజధానిని ముక్కలు చేస్తాను అనడం హాస్యాస్పదం.

**అధికార వికేంద్రకరణ, అభివృద్ధి వికేంద్రకరణ రెండు ఒకటీ కాదు :** అధికార వికేంద్రీకరణలో అధికారం స్థాయిని బట్టి వికేంద్రీకరిస్తారు. రాజ్యాంగం దీని గురించి ఎప్పుడో చెప్పింది. కొత్తగా మళ్లీ వికేంద్రీకరణ చేస్తానని అవగాహన రాహిత్యంగా మాట్లాడ్డం చాలా పెద్ద తప్పు. అధికార వికేంద్రీకరణ ప్రస్తుతానికి మనకు అవసరం లేని విషయం. దాని వలన ప్రాంతాలు అభివృద్ధి చెందలేవు. నిజానికి దాని వలన పరిపాలన కుంటుపడుతుంది. మనకు తక్షణం అవసరమైనది అభివృద్ధి వికేంద్రీకరణ. ఒకే ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా వివిధ ప్రాంతాలను అభివృద్ధి చెయ్యడం చాలా అవసరం. అభివృద్ధి వికేంద్రీకరణ ప్రాంతీయ భేదాలను తొలగిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి దాకా ఎక్కువ కాలం రాష్ట్రాన్ని పరిపాలించింది రాయలసీమకు చెందిన నాయకులే కానీ ఇప్పటి రాయలసీమలో వలసనూ ఆపలేకున్నారు. అసలు ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. అధికారం రాయలసీమ ప్రాంతానికి చెందిన వాళ్ళకే ఉండి ఎందుకు అభివృద్ధి చెందలేదు? దాని అర్థం అధికార వికేద్రీకరణ వల్ల అభివృద్ధి జరగలేదని కదా? కాబట్టి ఎవరికైనా అభివృద్ధి వికేంద్రీకరనే ముఖ్యం. రాష్ట్రానికి హైదరాబాదు లాంటి నగరం అవసరం. అది ఒక్క రోజులో జరిగేది కాదు. ప్రాంతాన్ని బట్టి పరిశ్రమలు నిర్మించాలి, ఉద్యోగాలు కల్పించాలి అంతేగానీ అధికారం ఆ ప్రాంతంలో ఉన్న వారికి ఇచ్చినంతన ప్రజలకు చేకూరేది ఏమి లేదు. అమెరికాలో ప్రెసిడెంట్ భవనం, పార్లమెంట్, సుప్రీం కోర్టు అన్ని ఒకే చోట ఉన్నాయి. సౌత్ ఆఫ్రికాలో మూడు వేరే వేరే చోట్ల ఉన్నాయి. అమెరికా అభివృద్ధి చెందినంత సౌత్ ఆఫ్రికా ఎందుకు అభివృద్ధి చెందలేదు? పైగా అవి దేశాలు కానీ మనది ఒక రాష్ట్రం. విశాఖ, తిరుపతి లాంటి నగరాలు 100 స్మార్ట్ సిటీస్ జాబితాలో ఉన్నాయి. వాటి అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం చూసుకుంటుంది. కానీ మిగతా నగరాల పరిస్థితి ఎంటి? ఈశాన్య రాష్ట్రాల్లో 450 కోట్లకు అత్యాధునిక అసెంబ్లీ భవనాలు నిర్మించారు. అలాంటి వాటిని స్ఫూర్తిగా తీసుకుంటే మంచిది. ఈవిధంగా అవగాహన లేని విధానాలు చేస్తూ, అధికార వికంద్రీకరణ వలన ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలను రెచ్చగొట్టి, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచూకోవాలని ప్రయత్నించడం చాలా పెద్ద తప్పు. ప్రజలు అమాయకులు 70 శాతం కూడా అక్షరాస్యత లేని ప్రజలకు ఇవన్నీ ఏమి తెలియవు. రాజకీయం కోసం వార్త పత్రికలతో ఛానెల్లతో ప్రజలను రెచ్చగొట్టడం, భావోద్వేగాలతో ఆడుకోవడం చాలా ప్రమాదకరం. టీడీపీ ప్రభుత్వం చేసిన అవినీతిని బయటపెట్టి అరెస్ట్ చేసి జైల్లో వెయ్యలే గాని అవినీతి జరిగిందని రాజధానిని మారుస్తాం, విభజిస్తాం అనడం ప్రమాదకరం. ఆలోచిస్తే వైసీపీ ప్రభుత్వం కూడా టీడీపీ ప్రభుత్వంలాగా రాజధాని విషయంలో లబ్ది పొందాలని భావించి ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటోంది అనుకోవచ్చేమో. చూస్తుంటే అలాగే ఉంది. ఆంధ్రప్రదేశ్ కు తక్షణం కావల్సినది ఆర్థికాభివృద్ధి. దానికి సంబంధించిన విధానాలు చేస్తే బాగుంటుంది. ఆర్థిక వ్యవస్థ బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. పళ్ళెం లేకుంటే, ఆకులో అయిన తినొచ్చు అసలు అన్నమే లేదంటే ఏమి తింటాం. టీడీపీ ప్రభుత్వం రాష్ట్రానికి జబ్బు పట్టిస్తే, దానికి కొనసాగింపుగా వైసీపీ ప్రభుత్వం ఏకంగా చంపేసే ప్రయత్నం చేస్తోంది. అప్పులు చేసి పప్పు బెల్లాలు పంచినట్లు పంచుతున్నారు. ఆ అప్పులకు వడ్డీలు ఎవరూ కడతారు? ఇవేమీ ఆలోచించకుండా, యువతను, ప్రజలను రెచ్చగొట్టడం తప్పు. వైసీపీ విధానాలు టీడీపీ 2.0 లాగా ఉన్నాయే తప్ప ప్రజల కోసం అన్నట్లు లేవు. విశాఖ పట్టణం ఇప్పటికే కొంత అభివృద్ధి చెంది ఉంది కొత్తగా కార్యనిర్వహక వ్యవస్థ రాజధానిగా పెట్టడం వలన ఒరిగేది ఏమి ఉండదు. ఇలాంటి నిలకడలేని ప్రభుత్వాలను నమ్మియే కంపెనీ ముందుకు వస్తుంది. కాబట్టే ఇంతవరకు ఒక కంపెనీ కూడా పెట్టుబడులు పెట్టలేదు. స్వప్రయోజనాల రాష్ట్రాన్ని టీడీపీ తాకట్టు పెడితే, వైసీపీ ప్రభుత్వం ఏకంగా అమ్మేయాలని ప్రయత్నిస్తోంది.

**నేటి పరిస్థితులను విశ్లేషణ ఓ సారి విశ్లేషణ చేసుకుందాం**

ప్రజలు చేత ప్రజలకు కోసం ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వానికి ఉండాల్సిన మొట్టమొదటి లక్షణం విశ్వసనీయత. ఆ విశ్వసనీయత మీద ఆధారపడే చాలా కంపెనీలు పెట్టుబడులు పెడతాయి. ఆ నమ్మకాన్ని ఇవ్వని రోజున ఎవ్వరూ ముందుకు రారు. ఈ రోజు జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఆ విశ్వసనీయత లేదు. అసలు ఆ పదాన్ని ఉచ్చరించే హక్కు కూడా లేదు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ఓ ఇంటర్వ్యూలో చెప్తూ విశ్వసనీయత అంటే ఏంటో చూపిస్తాను. ముఖ్యమంత్రి పదవికే వన్నె తెస్తాను అని చెప్పారు. కానీ ఈరోజు అన్ని విషయాల్లోనూ మాట తప్పుతున్నాడు, మడమ తిప్పేస్తున్నాడు. ప్రాంతాల మధ్యన చిచ్చుపెట్టడం తనకు ఇష్టం లేదని, రాజధాని ఎక్కడున్నా ప్రజలకు అందుబాటులో ఉంటే చాలు. అమరావతి మూడు ప్రాంతాలకు అందుబాటులో ఉంది కాబట్టి అమరావతి రాజధానిగా ఎంపిక చేయ డాన్ని నాకు, మా పార్టీ వాళ్లకు సమ్మతమే అని సాక్షాత్తు గుడి లాంటి అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అన్నారు. గెలవగానే మూడు రాజధానులు అని మాట మార్చే శారు. ఇదేనా ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి గారి విశ్వసనీయత? జగన్ అధికారంలోకి వస్తే రాజధాని ని మార్చేస్తాడని పవన్ కళ్యాణ్ అంటే జగన్ రెడ్డి అమరావతిలోనే ఉంటాడని, గెలిస్తే రాజధాని మార్చ దని, అందుకోసమే ఇల్లు అక్కడే కట్టుకున్నాడు అని స్వయంగా వైసీపీ నాయకులైన ఆర్కే రోజా రెడ్డి గారు పత్రికా సమక్షంలో అన్నారు. మరి గెలవగానే మూడు రాజధానులు అని మాట మార్చేశారు. అలా మార్చ డం వలన 33 వేల ఎకరాలు పొలం ఇచ్చిన రైతులకు ఏమని సమాధానం చెప్తారు? ఏమని నమ్మకాన్ని, విశ్వసనీయతను ఇస్తారు? ఇలాంటి పనులతో పెట్టుబడులు ఎలా ఆకర్షిస్తారు? ఎవరు మాత్రం ఎందుకు పెడతారు? మూడు రాజధానుల ప్రకటన చేసినప్పటి నుండి రైతులు ధర్నా చేస్తున్నారు. హైకోర్టులో వందలాది కేసులు, వ్యాజ్యులు వేశారు. మొన్న హై కోర్టు చీవాట్లు పెట్టేసరికి ఉన్నపళంగా మూడు రాజధానుల నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. దాంట్లోని సాంకేతిక పొరపాటులను సవరించి తిరిగి మళ్లీ ప్రవేశ పెడతామని అన్నారు. ప్రభుత్వం తరపున ఈ కేసుని వాదించిన లాయర్‌కు 5 కోట్లు ఫీజు కింద చెల్లించారు. నిన్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. మరి ఆ ప్రజా ధనాన్ని వ్యర్థం చేశారు. దానికి సమదానం ఏమని చెప్తారు? ఇప్పటికే టీడీపీ ప్రభుత్వం అమరావతి తాకట్టు పెట్టి అప్పులు తీసుకొచ్చారు. కేంద్రం కూడా అమరావతిలో రాజధాని కోసం 1500 కోట్లకు పైగా నిధులను ఇచ్చింది. కాస్తో కూస్తో భవనాలు నిర్మాణం అయ్యాయి. నిన్న వైసీపీ జగన్ రెడ్డి గారు %జ=ణూ% చట్టాన్ని రద్దు చేశారు, రాజధాని బిల్లు వెనక్కు తీసుకున్నారు. ఇలాంటి నిర్ణయాలు వలన విశ్వసనీయత ఎలా ఉంటుంది? మూడు రాజధానుల అని ప్రకటించిన జగన్ రెడ్డి గారు మరి రాజదాని అమరావతి టాక్స్ పేరు మీద పెట్రోల్, డీజిల్ మీద ఎందుకు వసూలు చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎగువ సభ అనగా మండలి వలన ప్రభుత్వానికి ఖర్చు ఎక్కువ అవుతోందని, మండలిని రద్దు చేయాలని చెప్పిన వ్యక్తి, గెలిచిన తర్వాత మండలి రద్దు కోసం కేంద్రానికి ప్రతిపాదన పంపిన ముఖ్యమంత్రి గారు ఈరోజు ఆ ప్రతిపాదన ను వెనక్కు తీసుకున్నారు. మరి ఇప్పుడు ఏ మోహం పెట్టుకుని వెనక్కు తీసుకున్నారు? ఇదేనా మాట మీద నిలబడడం? ఇదేనా విశ్వసనీయత? ఇలా మాటలు మారుస్తూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికారంలో ఉన్నప్పుడు ఇంకొకలాగా నిర్ణయాలు తీసుకునే వాళ్లకు విశ్వసనీయత ఎక్కడ ఉంటుంది? దీని వలన నష్టపోయేది వాళ్ళు కాదు, జనం మరియు రాష్ట్ర అభివృద్ధి. అవసరానికో మాట, పూటకో రంగు మార్చే ప్రభుత్వం పైన ఎవరికి మాత్రం ఎందుకు నమ్మకం ఉంటుంది? పెట్టుబడుల ఎలా వస్తాయి? రావు. కాబట్టే రాష్ట్రం అతః పాతాళంలోకి వెళ్ళిపోయింది. పరిపాలించే వాళ్ళు మారినా పరిపాలన నిర్ణయాలు మారకూడదు. అప్పుడే ఒక నిర్దిష్టమైన, అచంచలమైన విశ్వాసం, నమ్మకం ఉంటుంది. అవి రెండూ నేడు లేవు. ఈ ప్రభుత్వం నేడు అధికారంలో ఉండొచ్చు, రేపు రావచ్చు, రాకపోవచ్చు కానీ నష్టపోయేది నాయకులు కాదు ప్రజలు.

Written By
@BhagathChegu (ట్విట్టర్)

# ఈ ప్రభుత్వానికి ఇంగిత జ్ఞానం ఉందా.. ఏడుస్తుంటే..ప్రకటనలా?

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**



**అమరావతి, (జనస్వరం) :** ఏపీ ప్రభుత్వం పైన మరోసారి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏపీ ప్రభుత్వం అంద రికీ అందుబాటులో ఇసుక అంటూ పత్రికల్లో ప్రముఖంగా ప్రకటనలు ఇచ్చింది. పత్రికల్లో ఫుల్ పేజీ యాడ్స్ జారీ చేసింది. నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక ఇస్తామని అందులో పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ నియోజకవర్గాల వారీగానూ వివరించింది. ఈ ప్రకటనలు జారీ పైన జనసేన అధినేత స్పం దించారు. వరదల భీభత్సం ఒక వైపు రాష్ట్రాన్ని కుదిపేస్తుంటే.. ప్రజల ఇళ్లు – వాకిళ్లు, పశు నష్టం, పచ్చటి – పొలాల్లో ఇసుక మేట వేసి ఏడుస్తుంటే, ఇలాంటి సమయంలో వైసీపీ ప్రభుత్వం ఇసుక అమ్ముతాం అంటూ ప్రకట నలు ఇస్తున్నారు. అసలు ఈ ప్రభుత్వానికి ఇం గిత జ్ఞానం ఉందా అని నిలదీసారు. అయితే ప్రభుత్వము ఈ ప్రకటనల్లో బ్లాక్ మార్కెట్ జరగకూడదనే ఉద్దేశంతో ఈ ప్రకటన ఇస్తు న్నట్లు పేర్కొందన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఇంత భారీ ప్రకటనలు ఇవ్వటం పైన పవన్ కళ్యాణ్ ఆగ్ర హం వ్యక్తం చేసారు. గతంలో పెట్రో ఉత్పత్తుల ధరలు.. వ్యాట్ తగ్గింపు అంశంలోనూ ప్రభు త్వం ఇదే విధంగా పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చిందని తెలిపారు. ఇక ఇప్పుడు పవన్ కళ్యాణ్ ప్రశ్నిం చటంపైన ప్రభుత్వం ఏ రకంగా స్పందిస్తుందో చూడాలన్నారు.

## రైతులను ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

విలపిస్తే, ఇలాగే రాష్ట్రములో నష్టపోయిన రైతులు ఎంతమంది గుండెలు పగిలేలా రోధిస్తున్నారో ఈ ప్రభుత్వానికి కనపడకపోవడం సిగ్గుచేట న్నారు. ఆంధ్రలో వరదలు, సీమలో కరువులు ఏకరువు పెడుతుంటే, నష్టపోయిన రైతుల గురించి ఆలోచించడం మానేసి కొందరు మంత్రులు తమ పదవులను కాపాడు కోవడానికి భజన రాజకీయాలు చేయడం న్యాయమ అని ప్రశ్నించారు. వర్షాకాలంలో సరైన వర్షాలు లేక పంటలు ఎండిపోయాయని, అంది వచ్చిన పంటలు చేతికి అందక అధిక వర్షానికి దెబ్బతిన్నాయని, ఇంతవరకు అధికారులు వారి వైపు చూడకపోవడం దారుణమన్నారు. లక్షల్లో అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న కొందరు కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. పదే పదే రైతు ప్రభుత్వం అని చెబుతూ రైతులను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వం ఇప్పటికైనా నష్టపోయిన రైతులను గుర్తించి వారికి ధైర్యం చెప్పి ఆదు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జన సేనపార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగపు ప్రధాన కార్యదర్శి రవి ప్రకాష్, నియోజకవర్గ మీడియా ఇంఛార్జ్ గానిగ బాషా, రాహుల్ సాగర్, ఖాసీం సాహెబ్, వెంకటేష్, షబ్బీర్, రామాంజనేయులు, భాస్కర్, షఫీ తదిత రులు పాల్గొన్నారు.

## ప్రజల దృష్టిని మరల్చేందుకే జుగుప్సాకర వ్యాఖ్యలు

**జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి**



**అనంతపురం, (జనస్వరం) :** ఆంధ్ర ప్రదేశ్ విభజన తర్వాత 2014 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో దాదాపు 8 తుఫాన్లు వచ్చాయి. తుఫా న్ల వల్ల నష్టపోయిన ప్రజలు, రైతులను ఆదుకోవ డంలో అప్పటి టిడిపి ప్రస్తుత వైసిపి ప్రభుత్వాలు ఘోరంగా విఫలమ య్యాయి. ఇలాంటి విప త్కర పరిస్థితుల్లో ప్రజల దృష్టి మరల్చేందుకే అసెంబ్లీలో జుగుప్సాకర వ్యాఖ్యలు చేశారని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్రంలో గం జాయిని పెద్ద ఎత్తున పండించి విక్రయించి రాజకీయనాయకులు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. మహిళల పట్ల ఎవరు తప్పుగా మాట్లాడిన జనసేన ఖండి స్తుందన్నారు. అయితే అధికార ప్రతిపక్షాలు 60శాతం, 40 శాతం వాటాలు పంచుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజ లను మోసం చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను మభ్యపెడుతూ మీ కుల పార్టీలు అధికా రంలో తెచ్చుకోవడానికి ప్రజలను అన్యాయానికి గురి చేస్తున్నారన్నారు. ప్రజాసమస్యలను గాలికి వదిలేసి దొంగనాటకాలు ఆడితే మూల్యం చెల్లించుకోక తప్పదని జయరామిరెడ్డి హెచ్చరించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని 2024లో టిడిపి వైసిపికి గుణపాఠం చెబుతారన్నారు.

## షార్ట్ పుట్ క్రీడాకారుడు బానోతు అజయ్‌కి ఆర్థిక సాయం



**ఖమ్మం, (జనస్వరం) :** జాతీయ స్థాయిలో రాణిస్తున్న షార్ట్ పుట్ క్రీడా కారుడు బానోతు అజయ్‌కి ఖమ్మం జనసేన యువజన విభాగం15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో గోవాలో జరుగనున్న జాతీయ స్థాయి షార్ట్ పూట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లాకి మంచి పేరును తీసుకురావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం యువజన విభాగం అధ్యక్షుడు రామచంద్రరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**జనసేనపార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య**



**చిత్తూరు, (జనస్వరం) :** ఐరాల వరద బాధితు లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జనసేన పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య విజ్ఞప్తి చేశారు. ఇటీవల కురిసిన జవాద్ తుఫాన్ కారణంగా చిత్తూరు జిల్లాలో పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయా రన్నారు. పల్లెలు, గ్రామాలు ముంపునకు గురై ప్రజలు తీవ్రంగా నష్ట పోయారన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ యం త్రాంగం విఫలమైందని విమర్శించారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30,000ల చొప్పున పూరిళ్ళు కోల్పోయిన పేద ప్రజలకు రూ. 1,00,000లు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఆర్థిక సాయంతో పాటు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



**చంద్రగిరి, (జనస్వరం) :** చిత్తూరు జిల్లా చం ద్రగిరి నియోజకవర్గంలోని రెడ్డివారిపల్లె ఎస్టి కాలనీలో, చంద్రగిరి నియోజకవర్గం నివాసి, కంచర్ల శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా, అతను కువైట్లో ఉద్యోగరీత్యా అక్కడే ఉన్నం దున, వరదల వలన చాలా కుటుంబాలు దెబ్బ తిని, ఆహార వసతులు సరిగా లేక, ఉండ దానికి ఇల్లు లేక చాలా అవస్థలు పడుతున్న 40 కుటుంబాలకు నెలకు సరిపడా బియ్యము ఆహార వస్తువులు, కూరగాయలు, నగదుగా ?100, రూపాయలు చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ సూచన మేరకు ఇక్కడికి వచ్చిన రామచంద్రనాయక్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జనసేన నాయకులు సీటు చింతకాయల కృష్ణ, జిల్లా జిల్లా సెక్రెటరీ బీగాల అరుణ, కలప రవి, పో టుకూరు ఆనంద్, షేక్ నజీర్, చంద్రగిరి జనసేన నాయకులు, చిన్నగొట్టిగల్లు యశ్వంత్, మురళి, సుబ్రహ్మణ్యం, పాకాల జనసేన నాయకులు, బాల గురప్ప, దామలచెరువు చరణ్, అవిలాల బాల, చంద్రగిరి నాగేంద్ర కుమార్, షేక్ బాషా, రెడ్డివారిపల్లె జనసైని కులు, మహిళలు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## హైకోర్టు నుంచి తప్పించుకోవడానికి హడావిడి నిర్ణయం

ఇచ్చి త్యాగనిరతిని చాటిన అమరావతి రైతులకు జనసేన బాసటగా ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేస్తున్నాను. ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు రాష్ట్రమంతటికీ విస్తరించాలని, రాజధాని మాత్రం అమరావతి ఒక్కటే ఉండాలని జనసేన కోరుకుంటోంది. తాత్కాలిక ప్రయోజనంతో కాకుండా దూరదృష్టితో రాష్ట్ర ప్రజలు కోరు కుంటున్న సంపూర్ణ రాజధాని ఆవిర్భావానికి జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జగన్ రెడ్డి.. వర్క్ ఫ్రం హోం సీఎం

మనోహర్ మాట్లాడుతూ "ప్రజలు కష్టాలు పడుతుంటే ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేసి జిల్లాకు రూ.2 కోట్లు సాయం ప్రకటించడం విడ్డూరంగా ఉంది. బాధ్యత కలిగిన ఒక రాజకీయ పార్టీగా ప్రజలు కష్టాల్లో ఉంటే వారికి అండగా నిలిచేందుకు వచ్చామన్నారు. పార్టీ తరపున వరద ప్రభావిత ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు, నిత్యావసర సరుకుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టాం. జనసేన పార్టీ తర పున వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు విడతల పర్యటనలు జరపా లని పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. మొదటి విడతగా తాను పర్యటించి వరద నష్టంపై అంచనాలు రూపొందిస్తామన్నారు. రెండో విడత పవన్ కళ్యాణ్ పర్యటిస్తారని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబాన్ని ఆదుకునే వరకు జనసేన పార్టీ పోరాటం చేస్తుం దన్నారు. మనోహర్‌కి జనసేన పార్టీ నేతలు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, కిరణ్ రాయల్, వినూత కోట, తాతంశెట్టి నాగేంద్ర, సుంకర శ్రీనివాస్, కొట్టి వెంకటేశ్వర్లు తదితరులు తిరుపతి విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

## రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసిన సీఎం

35 వేల రూపాయల చొప్పున వెంటనే పంట నష్ట తక్షణ సహాయం చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో నెలకొన్న పరిస్థితులను గాలికి వదిలేసి పక్క రాష్ట్రాల విందు వినో దాల్లో పాల్గొంటున్న సీఎం చర్య విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని.. లేకపోతే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రైతుల తరపున ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం అవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి కే.నాగేంద్ర, కార్యదర్శి రపా ధనుం జయ్, చొప్ప చంద్రశేఖర్, ఇండ్ల కిరణ్ కుమార్, సిద్ధు పాల్గొన్నారు.

## వన్నెపూడి గ్రామానికి కరెంటు కష్టాలు !

కష్టాలను స్వయంగా అడిగి తెలు సుకుని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా విద్యుత్ సమస్య సత్వర పరిష్కారం కోరగా ఎలక్ట్రికల్ ఏఇ ఈ సమస్య మాది కాదు పంచాయతీ పరిధిలోనిది పంచాయతీ అధికారులు విద్యుత్ లైట్లుకు ప్రపోజ్ పడితే వాటితో పాటు స్తంభలు, టాన్స్ ఫార్మ్లు ఏర్పాటు చేస్తారని బదులు చెప్పగా గ్రామస్తులతో వీలై నంత తొందరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ హామీతో గ్రామ ప్రజలుకు ఈ కరెంటు కష్టాలు గత రెండున్నర ఏళ్లుగా బాధ తున్నామని ఇంత వరకు ఏ ప్రజా ప్రతినిధి ఈ విషయంపై మాట్లాడలేదని, చెప్పిన వెంటనే వచ్చి సమ స్య మీద దృష్టి పెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేయగా, ప్రజలు ఎక్కడ కష్టాలు పడితే ఆ కష్టాలు కడతేర్చడానికి జనసేన ముందు ఉం టుందని, ప్రజల శ్రేయస్సే జనసేన లక్ష్యం మని ఆమె మీడియాతో వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శులు మొగిలి అప్పారావు, చీకట్ల శ్యామ్ కుమార్, అమ రది వల్లి, పిఠాపురం రూరల్ అధ్యక్షురాలు తోలేటి శిరీష, ప్రధాన కార్యదర్శి అడపా శివరామకృష్ణ, కార్యదర్శి యాండ్రపు శ్రీనివాస్, వన్నెపూడి జనసైనికులు యర్ర సతీష్, దొడ్డిపట్ల గణేష్, పచ్చిపాల శివ, గొల్లపల్లి కృష్ణార్జున, కంద రామ సతీష్, సిద్దిరెడ్ల కామరాజు, దొడ్డిపట్ల అనిల్, కంద శివ, బొల్లి శేష, శ్రీ దత్త, పండు, విజయ్, కిట్టు, చంద్రశేఖర్, విష్ణు, లోవబాబు, కిట్టా, తాతిపర్తి జనసైనికులు, అడబాల వీర్రాజు, దాసం కొండ బాబు, మాదేపల్లి కృష్ణ, గొకర కొండ బుజ్జి, అడపా నూకరాజు, ఓంస్వామి, మహాలక్ష్మి, స్వామీజీ, పంతం విష్ణు, పిఠాపురం రూరల్ కార్యవర్గ సభ్యులు గంజి గోవింద రాజు, కొండపల్లి శివ బుర్రా విజయ్, రామిశెట్టి సూరిబాబు, రాసం శెట్టి కన్యాకరరావు, పిఠాపురం టౌన్ జనసేన కార్యకర్త పుణ్యమంతుల సూర్యనారాయణమూర్తి, వినుకొండ అమ్మాజీ, వినుకొండ శిరీష, నవీన్, సునీటి శ్రీను, చెప్పుల నాని, గుల్ల చంద్రరావు, వన్నెపూడి గ్రామ జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను, రైతాంగాన్ని ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలం

- ఇది ప్రకృతి వైపరీత్యం అనడం కన్నా ప్రభుత్వ వైఫల్యం అనవచ్చు.
- వివాహానికి వెళ్ళే సమయం తీరిక ఉన్న వరదల్లో మునిగిపోయిన ప్రజలకు సహాయం అందించడంపై మాత్రం లేదు.
- సొంత జిల్లా కడప లో కాలు పెట్టని సీఎం జగన్
- నోటి దగ్గరకు వచ్చిన పంట వరదలో కొట్టుకు పోయింది
- జగన్ పాలనలో మూడేళ్ల నుంచి రైతుల కష్టాలు వర్ణనాతీతం
- ప్రజలకు సేవ చేయడంలో వార్డు వాలంటీర్ వ్యవస్థ పూర్తిగా విఫలమైంది
- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్




**విజయవాడ, (జనస్వరం) :** ప్రజలను రైతాంగాన్ని ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలమైయిందని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ కడప, అనంతపురం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో అకాల వర్షాలకు నష్టపోయిన ప్రజలను రైతాంగాన్ని ఆదుకోవడంలో సీఎం జగన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. ఇది ప్రకృతి వైపరీత్యం అనడం కన్నా ప్రభుత్వ వైఫల్యం అనవచ్చు అని, వివాహానికి వెళ్ళే సమయం తీరిక ఉన్న సీఎం వరదల్లో మునిగిపోయిన ప్రజలకు సహాయం అందించడం పై మాత్రం లేదా అని? ఒక్క పిడుగు పడితే 40 నిమిషాల ముందు మన సెల్ ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అలాంటిది భారీ వర్షాలు, తుఫాను ఉన్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగైదు రోజులు ముందుగానే తెలుసు కదా అయినా ఎందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ము ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. నిరంతరం రివ్యూలు ఎందుకు చేయలేదని, బాధితులకు కనీసం పునరావాస కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ముందస్తు సమాచారం ఉన్న ప్రభుత్వ అలసత్వాన్ని గల కారణం ఏంటి అని, ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. ప్రతి 50 మందికి ఒక వార్డు వాలంటీర్లు పెట్టిన ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడంలో వార్డు వాలంటీర్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ నాలుగు జిల్లాల్లో ఏడు లక్షల ఎకరాల పంట నష్టపోయిందని, అంటే ఈ నష్ట తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అని, వేల కొద్ది గ్రామాలు వేలల్లో పశు సంపద, మూగజీవాలు మరణించాయని అయినా ఈ ప్రభుత్వానికి కనికరం లేదని కనీసం స్పందించడం లేదన్నారు. మూడు సంవత్సరాల నుంచి అకాల వర్షాలకు, తుఫాన్లకు చేతి వరకు వచ్చిన పంట నోటి వరకు వెళ్లడం లేదని, సీఎం జగన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు శాపంగా మారిందని, అందుకే పంట పండించిన తుఫాను రూపంలో అకాల వర్షాల రూపంలో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రానికి విపత్తు నిర్వహణ శాఖ మంత్రి ఉన్నారా లేరా? ఉంటే ఏం చేస్తున్నారని, రాష్ట్రం ఎంత తల్లడిల్లిపోతుంటే బాధ్యత కలిగిన మంత్రి ఏం చేస్తున్నారని, ఈ విపత్తు సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డి ఎందుకు మౌనంగా ఉండిపోయారని, సకల శాఖ మంత్రి సజ్జల నాలుగు రోజులుగా ఎందుకు మీడియాకి ముఖం చూపించడం లేదని, కడపలో అధికార యంత్రాంగం ఎందుకు చేతులెత్తేసిందని, బాధితులకు కనీసం అన్నం పెట్టకుండా గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్ తో సరిపెడుతున్నారని తెలిపారు. ముందస్తు సమాచారం ఉన్నా ప్రభుత్వ అలసత్వాన్ని గల కారణం ఇసుక అక్రమ రవాణా కోసం లక్షల మంది ప్రజల్ని, లక్షల ఎకరాల్లో పంటలను ముంచేసారని, అన్నమయ్య డ్యాంలో నీటిని క్రమపద్ధతిలో ఎందుకు విడుదల చేయలేదని, కట్టలు కొట్టుకుపోయే వరకు నీటిని ఎందుకు నిల్వ చేశారని. దిగువ ప్రాంతాల్లో అక్రమ ఇసుక తరలింపు అయ్యే వరకూ నీటిని విడుదల చేయకపోవడమే కారణంగా కనిపిస్తోందని అన్నారు. కడప రాజంపేట రైల్వే కోడూరు లో పరిస్థితి చూస్తే కడుపు తరుక్కుపోతుంది. చనిపోయిన పశువులను ఇంకా తీయలేదని డీకంపోజర్ చేయమని ప్రజలు ప్రాధేయ పడుతున్నారని, అన్నం వద్దు చనిపోయిన మూగజీవాలు తీసేయమని పదేపదే ప్రాధేయ పడుతున్నారని, కానీ అధికారులు అలసత్వం అంతా ఇంతా కాదని, ఇది మా శాఖ కాదు మా శాఖ కాదని తప్పించుకుంటున్నారని, ప్రజలు గల్లంతైన వాళ్ళని వారే వెతుక్కుంటున్నారని, ఇది ప్రకృతి వైపరీత్యం కాదు ప్రభుత్వ అలసత్వ%శీ%మని, 20 నిమిషాలకే రాజంపేట రైల్వే కోడూరు అల్లకల్లోలం అయిపోయిందినని, కడపలో ఒక్క పులివెందుల నియోజక వర్గంలోనే అభివృద్ధి కేంద్రీకృతమైందని మిగతా తొమ్మిది నియోజకవర్గాల అభివృద్ధి ఎందుకు పట్టించుకోవడం లేదని, ప్రతిపక్షం కూడా లేదని 10కి 10 వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్నారని, ముఖ్యమంత్రి, అక్కడే డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, అక్కడే ఇద్దరు వీఐపీ కొరుముట్ల శ్రీనివాసులు, రాయచోటి శ్రీకాంత్ రెడ్డి ,అక్కడే ఇద్దరు చైర్మన్లు వున్నా సహాయ పునరావాస కేంద్రాల్లో మాత్రం సహాయం శూన్యమని, 25 కేజీల బియ్యం, ఒక కేజీ నూనె, ఒక కేజీ కంది పప్పు ప్యాకేజీ కింద ప్రకటించారని, ఈ సరుకుల్ని కట్టుబట్టలతోవున్నవారు ఏం చేసుకోవాలని, భోజనం మంచినీరు ఏర్పాటు చేయాల్సింది పోయి, సరుకులు వెయ్యి రూపాయలు రెండు వేల రూపాయలు డబ్బులు ఇచ్చి చేతులు దులుపుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు కడప అనంతపురం చిత్తూరు జిల్లాల్లో 6 లక్షల ఎకరాల్లో పంట నష్టం ఇందులో ఒక్క కడప జిల్లాలోనే మూడున్నర లక్షల ఎకరాల్లో పంట నష్టమని, వేల సంఖ్యలో పశువులు చిన్న జీవాలు కోళ్ళు మృత్యువాత పడ్డాయని, రహదారులు రోడ్లు పూర్తిగా పాడైపోయి బ్రిడ్జిలు కొట్టుకుపోయాయి. అయినా ఈ ప్రభుత్వం ప్రశాంతంగా ఏసీ గదుల్లో కూర్చుని, టీవీల్లో బూతులు తిడుతూ కాలక్షేపం చేస్తున్నారని, ఒక్కరంటే ఒక్క అయినా సరే ఇంత వరకు ఆయా ప్రాంతాలను సందర్శించి ప్రజలకు బాధితులకు అండగా నిలబడాలేదని, నీటిపారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ వరదలపై ముందస్తు సమీక్ష చేసి, ముందస్తు చర్యలు చేపట్టి ఉంటే ఈ పరిస్థితి సంభవించేది కాదు కదా అని ప్రశ్నించారు. తమ మంత్రులకు ఎమ్మెల్యేలకు బూతులు కాదు సాయం చేయాలని సీఎం ఎందుకు ఆదేశాలు ఇవ్వట్లేదు, వెంటనే యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. విశాఖపట్నంలో ఎల్జీ ఫార్మర్స్ గ్యాస్ లీక్ ఉదంతంలో చనిపోయిన ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించారో అదేవిధంగా కడపలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వలన అనేక మంది ప్రాణాలు కోల్పోయిన వారందరికీ పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలని కడపలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థలు స్థానిక ప్రజలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు కాని అధికార యంత్రాంగం, వైసీపీ నాయకులు గానీ, ఎక్కడా కనబడడం లేదని ప్రజలు ఇప్పటికైనా నిజాయితీపరుడైన పవన్ కళ్యాణ్ వెంట నడవాలని, అదే విధంగా సొంత జిల్లా అయిన కడపలో సీఎం జగన్ రెడ్డి పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు

## వరద ముప్పు గ్రామాలలో పర్యటించిన జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి బురలాల లీలా మోహన్



**సూళ్ళూరుపేట, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట మండలం వట్రపాలెం గ్రామంలోని వరద ముప్పుతో ఇబ్బంది పడుతున్న ప్రజలను బురలాల లీలా మోహన్ ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలలో నియోజకవర్గంలో వరద ముప్పు ప్రాంతంలో ఈ ప్రాంతం మొదటిదన్నారు. అలాగే వట్రపాలెం ఇంటి పట్టాలు ఇచ్చినప్పుటి నుండి సరైన వసతులు లేని ప్రాంతం కూడా ఇదే అని వాపోయారు. వరద ముప్పు ఉన్నప్పుడు ఈ గ్రామానికి ఏ సహాయం అందలేదని, దాదాపు 10 సంవత్సరాలు నుండి రహదారులు కూడా లేవని, ఏ గవర్నమెంట్ అధికారులు, నాయకులు కానీ పట్టించుకోలేదు అని ఆ గ్రామంలోని ప్రజలు సూళ్లూరుపేట నియోజకవర్గం యువ నాయకులు బురకాల లీలా మోహన్‌కి చెప్పడం జరిగింది. వారు వెంటనే స్పందించి ఈ సమస్యలన్నిటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి సహాయం అందే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పుల్లయ్య, వెంకీ, మురళి, రఫీ, సన్నీ తదితురులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జనసేన పార్టీ ఉపాధ్యక్షులు లాయర్ జయరామి రెడ్డి



**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఇటీవల కురిసిన అకాల వర్షాలతో అనంతపురం జిల్లాలో విస్తృత పర్యటన చేసి దెబ్బతిన్న ప్రధాన పంటలు వరి, మొక్కజొన్న, వేరుశనగ, కంది, ఆముదం, ఉలవ, టమోటా, వం కాయ, మిరప, అరటి, మరియు పూల తోటలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు భరోసా ఇచ్చి, మీ సమస్యలన్నింటినీ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని, వీలైనంత తొం దరలో ప్రభుత్వం నుంచి మీకు నష్టపరిహారం ఇప్పిస్తానని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, సంయుక్త కార్య దర్శి పురుషోత్తం రెడ్డి, జనసేన నాయకుల ఎంవీ.శ్రీనివాస్, కె.విశ్వనాధ్ జనసేన, సంతోష, ఆకుల అశోక్, వినయ్ కుమార్, దండు హరి రాయల్, రాజు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సాయం అందించాలి

### జనసేన పార్టీ ఇంఛార్జ్ సాకే మురళి కృష్ణ



**శింగనమల, (జనస్వరం) :** శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండలం గోవిందపల్లి, భద్రంపల్లి, కొట్టాలపల్లి గ్రామంలో కుండపోత వర్షానికి నష్టపోయిన వరి పంటలను పరిశీలించారు. కొన్ని వేల ఎకరాలలో వరి పోలంలోకి వర్షపు నీరు రావటంతో తీవ్ర పంట నష్టంతో లబోదిబోమంటున్న రైతులని పరామర్శించారు. మొద్దు నిద్రపో తున్న ఈ ప్రభుత్వం రైతులకు తక్షణ సహాయం కింద 30 వేల రూపా యలు ఇవ్వాలని జనసేన పార్టీ ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి చొప్ప చంద్రశేఖర్, సంజీవరాయుడు, సంయుక్త కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, శిం గనమల నియోజకవర్గం నాయకులు సాకే మురళీకృష్ణ, రాగే శివ, ఏర్రి స్వామి, పెద్ధిరాజు, కిషోర్, దేవరకొండ హరీష్, రైతులు పాల్గొన్నారు.

## విలేకర్ల నిరాహారదీక్షకు మద్దతుగా అనంత జిల్లా జనసేన పార్టీ ఉఫాధ్యక్షుడు లాయర్ జయరాం రెడ్డి

**అనంతపురం (జనస్వరం) :** అనంతపురంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరుగుతున్న విలేకర్ల నిరాహారదీక్షకు అనంత జిల్లా జనసేన పార్టీ ఉఫాధ్యక్షుడు లాయర్ జయరాం రెడ్డి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ విలేఖరుల సమస్యలు తెలిసాక చాలా బాధ కలిగించిందన్నారు. గత దశాబ్దాల కాలంగా టిడిపి, గతంలో కాంగ్రెస్ ఇప్పుడు వైసిపిలు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాలో పని చేస్తున్నా విలేకరులకు న్యాయం చేయలేని రాజకీయ పార్టీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని పాలిస్తున్నాయంటే ఎంత సిగ్గుచేటన్నారు. సర్క్యులేషన్ తక్కువ ఉన్నటువంటి ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా విలేకర్ల పరిస్థితి ఏంటి వీరు, వీరికుటుంబాలు ఇంకా ఎంత ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు. ఒక్క మారు ఊహించుకోవడానికే చాలా భయం, బాధ కలుగుతుంది. తక్షణమే విలేకర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జనసైనికులు విశ్వనాథ్ పాల్గొన్నారు.

# అర్చక పదవికి నోటరీ చేయిస్తే అది సక్రమం అయిపోతుందా..?

- ముఖ్య అర్చక పదవికి వారసత్వం లేని వ్యక్తులకు ఏ విధంగా వారసత్వం కలిగిస్తారో పాలకమండలి చైర్మన్ సమాధానం చెప్పాలి
- కంటికి కనిపించని అభివృద్ధి చేసిన మీకు నా ధన్యవాదాలు
- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్




**విజయవాడ, (జనస్వరం) :** ఒక దొంగ వంశ వృక్షం తయారుచేసి దానికి నోటరీ చేయిస్తే అది సక్రమం అయిపోతుందా అని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ అన్నారు. మంగళవారం వారి కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవాలయం అనగా పాత శివాలయంలో ఉన్న అమ్మవారి ఆలయ ముఖ్య అర్చక పదవికి ఏ మాత్రం సంబంధం లేని ఇటువంటి వ్యక్తులకు ఏ విధంగా వారసత్వం కలిగిస్తారో పాలకమండలి చైర్మన్ సమాధానం చెప్పాలని, ఒక దొంగ వంశవృక్షం తయారుచేసి దానికి నోటరీ చేయిస్తే అది సక్రమం అయిపోతుందా అని, మీరు చదివి అడ్వకేట్ అయ్యారని అనుకుంటున్నాని మరి నోటరీ చేయించినంత మాత్రాన దొంగ వంశవృక్షం అసలు వంశవృక్షం అయిపోతుందా? అని వారసులు కానీ వారు వారసులు అయిపోతారని అసలు ఈఓని మీరు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. ఈఓకి ముఖ్య అర్చక పదవి నియామకం చేసే అధికారం లేదని, ఈ నెల 5న రాజమండ్రి వెళ్లి ఆర్ జె సి సురేష్ బాబు ని కలిసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ముడుపులు అందించిన మరుసటి రోజు శివాలయం గోడమీద ఒక నోటీస్ అంటించడం వాస్తవం కాదా అని అన్నారు. ఇదంతా మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌కి ఆర్జెసి సురేష్ బాబుకి ముడుపులు అందించడం వల్లనే కదా అని అన్నారు. అర్హత లేకపోయినా అధికారం లేకపోయినా నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. ఈ నెల 7వ తేదీ నుంచి 17వ తేదీ వరకు పాలకమండలి దీనిపై ఎందుకు స్పందించలేదని ప్రజలకు తెలియజేశారు. తను ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడిన తర్వాతే మీకు అన్ని గుర్తొచ్చాయని పాలకమండలిగా అక్రమ నియామకాలను ఆపు చేయకుండా మీరు వత్తాసు పలుకుతున్నారని, అంటే మీ మీద కూడా సందేహ పడాల్సి వస్తుందన్నారు. ఐదు నెలల నుంచి ఆలయంలో అర్చకులకు సిబ్బందికి జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. హుండీల ద్వారా టికెట్ల అమ్మకం ద్వారా ఆలయం చుట్టూ ఉన్న షాపుల ద్వారా, బీసెంట్ రోడ్ షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా ఆలయానికి వచ్చే ఆదాయం ఏమవుతుందని ప్రశ్నించారు. కరోనా సమయంలో శానిటైజ్ చేయడానికి ఎంత ఖర్చు అకౌంట్ బుక్ లో చూపించారో ఒక్కసారి తగు విచారణ చేయాలని కోరారు. చిన్నచిన్న ఖర్చులకి కూడా దాతల దగ్గరకు ఎందుకు వెళ్తున్నారని, ఎందుకు సహకరించమని పదేపదే ప్రాధేయ పడుతున్నారని, అమ్మవారి ఆలయానికి గ్రానైట్ ఒక మార్వాడి భక్తుడు ఆరు లక్షల రూపాయలతో చేయించిన మాట వాస్తవమా కాదా అని అడిగారు. దీనిని మీరు అభివృద్ధి ఖర్చులో చూపించారనే అనుమానం కలుగుతుందని అన్నారు. నవగ్రహాల పున ప్రతిష్ట ప్రస్తుత పాలకమండలిలో ఒక సభ్యులు చేయించిన మాట వాస్తవమా కాదా అని, అవి కూడా అ ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధుల్లో ఏమైనా చూపించారా అని, రూ.93 లక్షలతో కంటికి కనిపించని అభివృద్ధి చేసిన మీకు ధన్యవాదాలని ఎద్దేవా చేశారు. సాలాహారం అంటే శివాలయం చుట్టూ డిజైన్ చేయడం అంతే కదండీ నాకు తెలియదని అందుకని అడిగానని, కరెంటు ఖర్చు ఎంత అవుతాయో మీరే చెప్పాలని, రంగులు వేయడానికి ఎంత అవుతాయో మీరే చెప్పాలని, 17 ఉప ఆలయాలకు టేకు దర్వాజాలు ఖర్చు మీరే చెప్పాలని, ఆలయ విశిష్టత ఎందుకు తగ్గుతుంది గతంలో ప్రసాద్ పని చేసినప్పుడు 6ఏ ఆలయంగా ఉన్న ప్రస్తుత పాత శివాలయం ప్రభావం ఎందుకు కోల్పోతుందని పాలకమండలి సమాధానం చెప్పాలని, తను ఖచ్చితంగా చెప్పగలను అమ్మవారి ఆలయం ముఖ్య అర్చక పదవికి ముడుపులు చేతులు మారాయని, ఇందులో ఆర్ జె సి సురేష్ బాబుకు మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కు వాటా ఉందని తెలియజేశారు. లేకపోతే ఈఓ అంత ధైర్యంగా నోటీస్ బోర్డులో నోటీస్ ఉంచగలరా అని, లేని పత్రాలు సృష్టించగలరా, ఎందుకు పాలకమండలి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమ పద్ధతిలో అమ్మవారి ఆలయ ముఖ్య అర్చక పదవిని అడ్డదారుల్లో నియామకం చేస్తే తప్పక కోరును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## విలేకర్ల నిరాహారదీక్షకు మద్దతుగా అనంత జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు లాయర్ జయరాం రెడ్డి



**అనంతపురం (జనస్వరం) :** అనంతపురంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వ ర్యంలో జరుగుతున్న విలేకర్ల నిరాహారదీక్షకు అనంత జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు లాయర్ జయరాం రెడ్డి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ విలేఖరుల సమస్యలు తెలిసాక చాలా బాధ కలిగిం చిందన్నారు. గత దశాబ్దాల కాలంగా టిడిపి, గతంలో కాంగ్రెస్ ఇప్పుడు వైఎస్ఆర్‌సిపి పార్టీలు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాలో పని చేస్తున్నా విలేకరులకు న్యాయం చేయలేని రాజకీయ పార్టీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ప్రభుత్వాన్ని పాలిస్తున్నాయి అంటే ఎంత సిగ్గుచేటన్నారు. సర్క్యులేషన్ తక్కువ ఉన్నటువంటి ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా విలేకర్ల పరిస్థితి ఏంటి వీరు, వీరికుటుంబాలు ఇంకా ఎంత ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు. ఒక్క మారు ఊహించుకోవడానికే చాలా భయం, బాధ కలు గుతుంది. తక్షణమే విలేకర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, జనసైనికులు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయాలి

### అర్అండ్‌బీ అధికారులకు వినతి పత్రం అందజేత



**బనగానపల్లె, (జనస్వరం) :** మండలంలోని బనగానపల్లె నుండి గుత్తికి వెళ్లే మార్గంలో దద్దనాల ప్రాజెక్టు నుండి చిన్న రాజుపాలెం వరకు అలాగే యనకండ్ల గ్రామం నుండి బత్తులూరుపాడు గ్రామం వరకు రోడ్డు గుంతలమయమై అధ్వాన్నంగా తయారయిందని జనసేన పార్టీ నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం అర్ అండ్ బీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ రోడ్లు గుంతలమయం కావడం తో ప్రయాణికులు ఇబ్బంది పడాల్సి వస్తుందని, బనగానపల్లె నుండి గుత్తి వెళ్లే మార్గంలో డబల్ రోడ్డు దద్దనాల ప్రాజెక్ట్ నుండి చిన్నరాజుపాలెం వరకు మాత్రం సింగల్ రోడ్డుగానే ఉందని, దాన్ని డబుల్ రోడ్డుగా మార్చాలని త్వరగా టెండర్లు పిలిచి రోడ్డుకు మరమ్మతులు చేపించాలని అధికారులకు జనసేన పార్టీ తరఫున వినతి పత్రం అందజేశారు. జనసేన పార్టీ జనసైనికులు అజిత్ రెడ్డి, జనార్ధన్, సుధీర్ రెడ్డి, చిన్న, చరణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా జనసేన పార్టీ

### జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు



**విజయనగరం (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్వర్యంలో యస్. కోట ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద జనసేనపార్టీ ఆధ్వర్యంలో గిరిజనుల తరుపుల ధర్నా చేశారు. ముసిడిపల్లి పంచాయతీ శివారు గ్రామ నివాసి గిరిజనులు కిల్లివని కళ్ళులు. వీరికి సర్వే చేసి పొజిషన్ పట్టాలు ఇవ్వాలని ఉపతహశీల్దార్ హరికి యస్. కోట ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద ధర్నా చేసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు మాట్లాడుతూ కరిపి నాగేశ్వరావు అనే వ్యక్తి సదరు భూమి కొన్నానని గిరిజనులను ఖాళీ చేయమని బెదిరిస్తున్నారు. సదరు భూమిలో రోడ్ కూడా వేస్తున్నాడు. ఆ భూమి సర్వే చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఆ భూమి తాటిపూడి నిర్వాసితులుగా పట్టా 1987లో కిల్లి కొండప్ప బార్య ముత్యాలు పేరున ఇచ్చారని వబ్బిన సన్యాసి నాయుడు అన్నారు. అప్పటినుండి తాము గుడిసెలు వేసుకొని నివాసముంటున్న కరెంట్ తాగునీటి బోర్ ప్రభుత్వం ఇచ్చిందని బాధితులు తెలిపారు. ఆ భూమికి పొజిషన్ పట్టాలు పంపిణీ చేయడం, ఇల్లు కట్టించి ఇవ్వాలని వారిని డిమాండ్ చేశారు. కిరిపి నాగేశ్వరావు కొన్న భూమిని పిఓటీ చట్ట పరిధిలో స్వాధీనం చేసుకొని తమకి సాగు పట్టాలివ్వాలని అధికారులను కోరగా సర్వే చేయించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్లమెంటరీ కమిటీ మెంబర్ మల్లువల్స్ శ్రీను, వీరన్న, కొండప్ప, సింహాచలం, తదితర గిరిజనులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

**శింగనమల, (జనస్వరం) :** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు విధ్యార్థులు కాలినడకన ఆటోలలో నాగులగుడ్డం తాండ, నాగులగుడ్డం, వెస్ట్ నరసాపురం, గురుగుంట్ల, చిన్నజలాలపురం గ్రామాల నుండి వస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారే విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు అనంతపురం అర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్‌కి జనసేన పార్టీ తరుపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఒక వారంలో బస్సును ఏర్పాటు చేసి విధ్యార్థులకు ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శింగనమల నియోజకవర్గ నాయకులు సాకే మురళి క్రిష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, రాజు, ఓబిలేస్, గజేంద్రనాయక్, రామంజి నాయక్, మధు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

### అనంత జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ



**గుంతకల్, (జనస్వరం) :** వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకో వడంలో ప్రభుత్వం విఫలం అయిందని అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ విమర్శించారు. గుంతకల్ మం డలంలోని ధోనిముక్కల, మల్లేనిపల్లి, నెలగొండ గ్రామాల్లో అకాల వర్షాల వల్ల వందల ఎకరాల్లో దెబ్బతిన్న వేరుశెనగ, మిరప, శనగ, కంది పంటలను పరిశీలించారు. అకాల వర్షాల వల్ల అనేక గ్రామాల్లో పంట జలమయమైంది. అతివృష్టి వల్ల వేరుశనగ, మిరప పంట పూర్తిగా కుళ్లిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది, రైతులు సర్వంకోల్పోయే పరిస్థితి ఏర్పడింది కనీసం పెట్టుబడులు కూడా రాని పరిస్థితి అనం తపురం జిల్లాలో నెలకొని ఉంది. పంట చేతికొస్తుంది అనుకుంటున్నా సమయంలో అకాల వర్షం వల్ల రైతులకు కష్టము తప్ప వేరే ఏమీ మిగలలేదు కనీసం పంట పశువులకు మేతగా తినడానికి కూడా పనికి రాకుండా కుళ్లిపోయింది, రైతుల పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో పొలాల్లోకి వెళ్లి చూస్తే అర్థమవుతుంది. కావున రైతుల దుస్థితిని గమనించి తక్షణం ప్రభుత్వం నష్టపోయిన రైతుకు 30 వేలు పరిహారం పరిహారం ఇవ్వాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాండు కుమార్, నాగరాజు, సూర్యనారాయణ, అనిల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## యువతలో ముందు మార్పు రావాలి

### అరకు జనసేన నాయకులు సాయిబాబా, దూరియా

**అరకు, (జనస్వరం) :** అనంతగిరి మండలం వాలసి పంచాయితీ పరిధిలో గల జెండాగర్రు గ్రామంలో గల యువకులు, వాలీబాల్ ఆటగాళ్లతో జనసేన పార్టీ నాయకులు సాయిబాబా ఆధ్వర్యంలో ఆ గ్రామంలో పర్యటించి వారితో సమావేశమై జనసేన పార్టీ సిద్ధాంతాలు, విధివిధానాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు రావాలంటే ముందుగాను యువతలో మార్పు రావాలని, మార్పుకు నాంది పలుకుతునటువంటి జనసేన పార్టీకీ మీరందరూ ఆదరించాలని, మద్దతు ఇప్పుడు ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు శ్రీను, యేసు రత్నం, దావీదు తదితరులు పాల్గొన్నారు.

## పక్షవాతం వ్యాధితో బాధపడుతున్న కుటుంబాన్ని ఆదుకున్న ఎన్నారై జనసేన వీరమహిళ బూరకల గీతాంజలి



**నెల్లూరు (జనస్వరం) :** మర్రిపాడు మండల పరిధిలోని పటమట నాయుపల్లి గ్రామం ఎస్టీ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న మణి కుటుంబానికి చెందిన తండ్రి కొడుకులిద్దరూ పక్షవాతంతో బాధ పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక జనసైనికుడు చిన్నా జనసేన, ఎన్నారై జనసేన వీరమహిళ బూరకల గీతాంజలి దృష్టికి తీసుకెళ్ళాడు. వెంటనే స్పందించిన గీతాంజలి నెలకి సరిపడా నిత్యావసర సరుకులు బియ్యం, 14 రకాలు నిత్యావసర సరుకులు అందజేశారు. చిన్నా జనసేన మాట్లాడుతూ ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. అలాగే ఈ విషయం తెలుసుకొని మానవతా హృదయంతో స్పందించిన గీతాంజలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి వనం పవన్, మర్రిపాడు మండల నాయకులు చిన్నా జనసేన, మండల ప్రచారకార్యదర్శి ఉదయ్, మణికంఠ, గంటా అంజి, స్థానికులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్లుకు మరమ్మతులు చేయాలి
### గ్రామ పంచాయితీ సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చిన నూజివీడు జనసేన నాయకులు



**నూజివీడు, (జనస్వరం) :** కృష్ణాజిల్లా నూజివీడు నియోజకవర్గములో ముసునూరు మండల రమణక్కపేట గ్రామంలో ప్రధాన రహదారికి ఇరు వైపులా డ్రైనేజీ లేక ఇళ్లలోకి నీరు, వర్షపు నీరు రోడ్డు మీదకి చేరడంతో గుంతలు పడి గ్రామస్తులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వాటికి వెంటనే నిర్మాణ పనులు, అలాగే గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం కూడా త్వరగా చేపట్టాలని కోరుతూ గ్రామ పంచాయితీ సెక్రటరీకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు పాశం నాగబాబు, నామాల రాంబాబు, వేట త్రినాద్, చేకూరి అనిల్, సూర్య, గుండాల శివ,కేశవ తదితురులు పాల్గొన్నారు.

## ప్రతీ పౌరుడు బాధ్యత తీసుకోవాలి
### జనసేన చేనేత వికాస విభాగ రాష్ట్ర కార్యదర్శి కాటం అశ్విని

**విజయనగరం, (జనస్వరం) :** భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జనసేన పార్టీ చేనేత వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి కాటం అశ్విని, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఝాన్సీ వీరమహిళ, చేనేత వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి అశ్విని మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్థంభమైన భారత రాజ్యాంగం పార్లమెంట్ లో ఆమోదం పొంది నవంబర్26 నాటికి డెబ్బైఏళ్లు నిండాయని, దేశానికి దశ దిశల్ని చూపిస్తూ ముందుకు నడిపిస్తున్న రాజ్యాంగం ఇప్పుడు రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని, పాలకులు రాజ్యాంగ ధర్మం ఆచరించేలా ప్రతీ పౌరుడు బాధ్యత తీసుకోని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దాసరి యోగేష్, కిలారి ప్రసాద్, బూర వాసు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కూతలేరు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి
### ఎమ్మార్వోకి వినతిపత్రం ఇచ్చిన అనంతపురం జిల్లా నాయకులు

**అనంతపురం (జనస్వరం) :** నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నార్పల మండల కేంద్రము నడిబొడ్డన ఉన్న కూతలేరు వంతెన నిర్మాణం చేపట్టకుండా వదిలేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం కూతలేరు బ్రిడ్జి నిర్మాణాలను వెంటనే చేపట్టి నార్పల మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక ఎమ్మార్వోకి జిల్లా జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అధికార ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాలుగా కూతలేరు వంతెన నిర్మాణంను చేపట్టకుండా ఉన్న బ్రిడ్జిని కూల్చి కొత్తగా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వంతెన నిర్మాణంను మధ్యలోనే వదిలేశారు. దీని పక్కన ఏర్పాటు చేసిన సర్వీస్ రోడ్డు కూడా వర్షాలకు కోతకు గురవ్వడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి వంతెన నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి నార్పల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జనసేన పార్టీ ద్వారా డిమాండ్ చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, కార్యదర్శి ధనుంజయ్, సంయుక్త కార్యదర్శి పుతుషోత్తం రెడ్డి, అవుకు విజయ్ కుమార్, జయమ్మ, రాజు, శ్రీనివాసులు, నార్పల మండల వీరమహిళ తేజ లక్ష్మీ, శిల్ప, మండల నాయకులు తుపాకుల భాస్కర్, ప్రవీణ్, రామకృష్ణ, ముప్పూరి కృష్ణ, అంజి, సంతోష్, అజయ్, ప్రసాద్, ఎర్రిస్వామి, కుస్వంత్, ఆన్సర్, నారాయణస్వామి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన నెల్లూరు జిల్లా జనసేన నాయకులు



**నెల్లూరు, (జనస్వరం) :** నెల్లూరు జిల్లాలో వరదలు వెనక్కి వెళ్ళిపో యిన తర్వాత కోవూరు ప్రాంతాలను సందర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, మంత్రి బాలినేని శ్రీనివాస్‌ని అడ్డు కున్న గ్రామస్తులు వరదల్లో చచ్చారా ? బ్రతికున్నారా! అని చూడడానికి వచ్చారా అంటూ నిలదీశారు. పీకల్లోతు నీళ్లలో కూరుకుపోయి ఇల్లు, పిల్లలు, సంపద కొట్టుకుపోయిన పట్టించుకోని ప్రభుత్వం వరద వెనక్కి వెళ్ళి పోయిన తర్వాత కులాసాగా చోద్యం చూడడానికి వచ్చారా అంటూ నిలదీసిన గ్రామస్తులను వారి బాధను లెక్కచేయక, వీటిని అంతా వీడియో చిత్రీకరించిన స్థానికులపై కేసులు బనాయించి రాత్రి 10:00 గంటల వరకు పోలీస్ స్టేషన్లో ఉంచారన్నారు. అందులో ఒకరు మైనర్ బాలుడు కూడా ఉన్నాడు. వరదల కారణంగా ఇల్లు, ఊరు మునిగి పోయిన సమయంలో జనసేన నాయకులు, జనసైనికులు తమ సొంత ఖర్చులతో బోట్లు వేసుకుని స్థానికులను తరలించి ప్రాణాలు కాపాడటంలో ప్రముఖపాత్ర వహించారు. అంతేకాకుండా స్థానికులకు ఆహారం, నీరు అందించడంలో ముందుండి నడిపించారు. అటువంటి వారిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం ఏమిటి అని జనసేన నాయకులు నిలదీశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ తప్పులను అడగడం, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడం కూడా తప్పా ! అని జనసేన నాయకులు కిషోర్ ప్రశ్నించారు. సాయంత్రం నాలుగు గంటలకై అరెస్టు చేసిన జనసైనికులు రాత్రి గం10 ల దాకా విడుదల చేయని పరిస్థితి ఇక్కడ నెలకొంది. జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ సూచనలతో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, కోవూరు నియోజకవర్గ నాయకుడు శ్రీనివాసులు రెడ్డి, పవన్ వినయ్ తదితర జనసేన నాయకులు ఆ ప్రాంతానికి చేరుకొని జనసైనికులు విడిపించుకుని తీసుకొని వెళ్లారు. అక్రమంగా బనాయించిన కేసులను జనసేన పార్టీ లీగల్ సెల్ ద్వారా పోరాడుతామని వారికి జనసేన పార్టీ తరపున భరోసా ఇచ్చారు.

## ఉత్తర వాహిని వ్యర్థాల నివారణకు చర్యలేవి?
### నర్సీపట్నం జనసేన నాయకులు రాజాన వీర సూర్య చంద్ర



**నర్సీపట్నం, (జనస్వరం) :** ఉత్తర వాహిని నదీ పరివాహక ప్రాంతంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వల్ల వ్యర్థాలు నదిలోకి పోయి అనేక అనర్థాలకు కారణమవుతున్న పట్టించుకునే నాధుడు లేడని జనసేన పార్టీ కన్వీనర్ రాజ సూర్య చంద్ర విమర్శించారు. బుధవారం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో బలిఘట్టం, లింగాపురం వార్డు ప్రజల ఫిర్యాదుల మేరకు ఉత్తర వాహిని ప్రాంతాన్ని తనిఖీ చేసినప్పుడు అనేక వాస్తవాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. నదీ వ్యర్థాల కలుషితం వలన కార్తీక మాసంలో స్నానం చేసే భక్తులకు, చర్మ వ్యాధులు వస్తున్నాయని, ఇదే నీరును తాగుతున్న పశువులు వ్యాధుల బారిన పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని లేని పక్షంలో జనసేన పార్టీ ప్రజాక్షేత్రంలో పోరు బాట పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి, అద్దేపల్లి గణేష్, గూడెపు తాతబాబు, నాగు, కొత్తకోట రామ శేఖర్, మల్లాడి శ్రీను, గండం దొరబాబు, వేగిశెట్టి శ్రీను, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వన్ టైం పట్టా విధానాన్ని వెనక్కు తీసుకోవాలి

**అరకు, (జనస్వరం) :** అరకు నియోజకవర్గములో హుకుంపేట మండలం బూర్జ పంచాయితీ మజ్జివలస గ్రామంలో శుక్రవారం ఉదయం జనసేనపార్టీ నాయకులు సాయిబాబా, దూరియా, పరశురామ్, సింబోయ్, ఎంపీటీసీ అభ్యర్థి, రాప, బుద్దు ఆధ్వర్యంలో ఆయా గ్రామ ప్రజలతో సమావేశమై సమస్యల పట్ల చర్చించారు. అనంతరం ఈ సందర్భంగా సాయిబాబా, పరశురామ్, బుద్దు మాట్లాతుడుతూ రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానం ఈ వైసీపీ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిలోనే చూస్తున్నామని ప్రజలకు సూచించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ పట్టా పేరుతో పదివేలు రూపాయలు వసూలు చేసే విధానాలు తీసుకు వచ్చిందని, దీనిని వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వానికి, జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ప్రభుత్వంపై ద్వజమెత్తారు.

## వరద ముంపు ప్రాంతాలలో 5వ రోజు పర్యటించిన జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్

**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, స్థానిక జనసైనికులుతో కలిసి 5వ రోజు నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంగం మండలం, కోలగట్ల గ్రామం లోని, హరిజనవాడను సందర్శించి ఆహార పొట్లాలను అందజేశారు. హరిజనవాడలోని సుమారు వంద కుటుంబాల్లో మూడడుగుల లోతు, వరదల కారణంగా ఏర్పడిన బురదతో నిండి పోయి ఉన్నాయి. ఈ కాలనీవాసుల కష్టాలు హృదయవిదారకంగా ఉన్నాయి. పుస్తెలతాడు



తాకట్టులో పెట్టి అప్పులు తీసుకొచ్చి మరీ, సాగు చేసిన ఒక ఎకరా, అర ఎకరాకు సంబంధించిన దళిత కుటుంబాలు, పంటలు పూర్తిగా నష్టపోయి అయోమయ స్థితిలో ఉన్నాయి. మరియు ఈ ప్రాంతంలో సాగులో ఉన్న చేపల చెరువులు కట్టలు తెగిపోయి, అపారమైన ఆర్థిక నష్టం అన్నదాతలకు జరిగింది. పెన్నానది ఆకస్మిక వరద కారణంగా, ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం, ఆత్మకూరు, సంగం, చేజర్ల మండలంలోని సుమారు 70 గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ప్రభుత్వం వెంటనే దెబ్బతిన్న ప్రతి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని, పంట నష్టాలను అంచనా వేసి, నష్టపోయిన ప్రతి అన్నదాతకు తగిన ఆర్థిక సహాయం అందించాలని జనసేన పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వరద బాధితులకు తన వంతు సహాయం అందిస్తున్న రైల్వేకోడూరు జనసేన పార్టీ నాయకులు



రైల్వేకోడూరు, (జనస్వరం) : గతవారం కురిసిన భారీ వర్షాల కారణంగా రాజంపేట నియోజకవర్గం నుంచి అన్నమయ్య డ్యామ్ కట్టలు తెగిపోవడంతో దాదాపు కింద ఉన్నటువంటి పల్లెలు పులపత్తూరు, మందపల్లి, నీలపల్లి తోగురు పేట, ఆ చుట్టూ ఉన్నటువంటి దాదాపు 10 పల్లెలు నీట మునిగింది. ఆ వరదల కారణంగా దాదాపు వందల మంది ప్రాణాలు పోగొట్టుకోవడం దాదాపు వందల ఎకరాలు నష్టపోవడం చాలా మంది తన ఇల్లులు పోగొట్టుకొని చాలా మంది నిరాశ్రయులు అయ్యారు. వరదల్లో నిరాశ్రయులు అయినటువంటి వారిని పరామర్శించి వాళ్ళకి తనవంతు సహాయంగా స్వచ్ఛందంగా రైల్వే కోడూర్ పగడాల పల్లి గ్రామానికి చెందిన ముత్యాల బాబు, అంకి పల్లి సత్యనారాయణ, నల్లంశెట్టి చంగల్ రాయులు, జనసేన పార్టీ నాయకులను అంకిపల్లి అఖిల్ కళ్యాణ్ మందపల్లి, నీలిపల్లి, పుల్ల పుత్తూరు వెళ్లి అక్కడ వారిని పరామర్శించి వారికి కావాల్సినటువంటి దుప్పట్లు, చీరలు, పలువురికి నిత్యావసర సరుకులు, ఇల్లు కొట్టుకుపోయిన ఐదు కుటుంబాలకు తలుపులు అందజేశారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి రైల్వేకోడూరు పగడాల పల్లి గ్రామస్తులకు ధన్యవాదాలు తెలుపుతూ అదే విధంగా అక్కడ వారు పడుతున్న ఇబ్బందులు చాలా బాధాకరంగా ఉందని తెలిపారు. దయచేసి చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలలోని ప్రజలకు ప్రతి ఒక్కరూ ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వరద బాధిత ప్రాంతాలలో పర్యటించిన నెల్లూరు జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు, (జనస్వరం) : నగరంలోని వరద బాధిత ప్రాంతాల్లో ఒకటైన భగత్ సింగ్ కాలనీని నేడు జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి సందర్శించి వరద బాధితుల కష్టాలను ప్రత్యక్షం గా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లా డుతూ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. ఒక్కో ఇంటికి 5800 రూపాయల సాయాన్ని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ 2వేల రూపాయలు కూడా అందలేదన్నారు. కట్టు బట్టలతో బయటకు వచ్చిన బాధితుల ఇళ్ళలో సామాన్లు, బట్టలు, బండ్లు అన్నీ పాడైపోయాయని, అసలు నెల్లూరులో ఈ కృత్రిమ వరదకి కారణమైన ప్రభుత్వం బాధ్యత వహించి ప్రతి ఇంటికి 50వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లాలో పెన్నా నది వరద ప్రకృతి వైపరీత్యం ఎందుకు కాదంటే ఇది సోమశిల డ్యామ్ నిర్వహణ చేతకాని మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఘోర వైఫల్య మన్నారు. 5 లక్షల పైగా క్యూసెక్కుల నీరు పెన్నా భరించలేదని, పెన్నానది దిశను కూడా ఎవరూ అంచనా వేయలేరని అన్నారు. నవంబర్ 4 నాటికే తుఫాను హెచ్చరిక ఉండిందన్నారు. కానీ సోమశిల నీటి విడుదల అంశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, గతేడాది నేర్పిన పాఠాలను గుర్తించకుండా, సోమశిలలో సహా పెన్నా పైనున్న పింఛా, అన్నమయ్య వంటి నీటి ప్రాజెక్టులను మరమ్మత్తులు చేయించకుండా మంత్రి అనిల్ తుఫాను సందర్భంలో పరిస్థితులు సమీక్షించకుండా, పర్యవేక్షించకుండా ప్రజల్ని ముంచేస్తూ అసెంబ్లీ వద్ద సీఎం జగన్ కి భజన చేస్తూ తిష్ట వేసాడన్నారు. వరద పరిస్థితు లు చేయి దాటాక వచ్చి చేతులు ఎత్తేసాడన్నారు. వరద పరిస్థితులను సమీక్షించకుండా మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికల్లో ముసిముసి నవ్వులు నవ్వుతూ కాలం వెళ్లదీసారనన్నారు. ఈ విపత్తుకి కారణమైన మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నైతిక బాధ్యత వహిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలియా, శిరీష రెడ్డి, కుక్కు ప్రభాకర్, జీవన్, సురేష్, సాయి, వంశీ, యశ్వంత్, మాసి వాలి, షారుక్, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పందం చేసుకున్నాక ప్రభుత్వమే రైతుల్ని మోసం చేస్తే ఎలా?

- సొంత జిల్లాకు కష్టం వస్తే పర్యటించలేని సీఎం ఎందుకు?
- జనసేన పార్టీ పీఏసీ ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్



నెల్లూరు, (జనస్వరం) : అమరావతి రాజధాని రైతుల పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు మరియు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించేందుకు జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్, పీఏసీ సభ్యులతో నెల్లూరును సందర్శించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కోవూరు గ్రామంలో అమరావతి రైతుల పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపి, ఒప్పందం చేసుకున్నాక ప్రభుత్వమే రైతుల్ని మోసం చేస్తే ఎలా? అని ప్రశ్నించారు. రైతులకు వాగ్దానం ఇచ్చినట్లుగా అమరావతిని రాజధానిగా ప్రభుత్వం చేయవలసిందేని తెలిపారు. అమరావతి రైతులు భావితరాల భవిత కోసం తమ భూములను దానం చేశారని, ముందస్తు ఆలోచన లేని ఈ సీఎం ఇప్పటికీ రాజధాని ఊసే ఎత్తలేదు అని తెలిపారు. రాజధాని రైతులకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఉందని తెలిపారు. అనంతరం స్థానిక హైవే మీద గల జి ఎస్ ఆర్ కళ్యాణమండపం నందు నాయకులు మరియు పార్టీ ప్రతినిధులతో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. సీఎం వర్క్ ఫ్రం హోం చేస్తున్నారని తెలిపారు. వరద తాకిడికి ప్రజల అల్లకల్లోలం అవుతుంటే కనీసం సిఎం తమ సొంత జిల్లా అయిన కడప జిల్లాలో కూడా పర్యటించలేదు. రాష్ట్రం సంక్షేమ పట్టించుకోని ఈ సీఎం ఉంటే ఎంత ఊడితే ఎంత అని తెలిపారు. అధికార పార్టీ ప్రతినిధులు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తుంటే జనసేన నాయకులు మహిళా కార్యకర్తలు మరియు జనసైనికులు వరద బాధితుల కాపాడేందుకు మరియు వారికి అవసరమైన ఆహారం, నిత్యవసరాలు అందించే పనిలో ఉన్నారని, ఇటువంటి కష్ట పరిస్థితుల్లో కూడా ప్రజలకు ఉపయోగపడని ఈ ప్రభుత్వం సిగ్గుపడాలని తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా జీవించాలంటే పవన్ కళ్యాణ్ గారు సీఎం కావాలని, జనసేన పార్టీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గతంలో జనసేన పార్టీ నెల్లూరు నగరంలో క్రియాశీలకంగా పని చేసిన సైనికుడు రవిశంకర్ ప్రమాదవశాత్తు మరణించగా అతని కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. అనంతరం వరద ప్రభావిత బాధితులకు బియ్యం మరియు నిత్యావసర సరుకులు పంపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, శ్రీమతి ఘంటా స్వరూప జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ నగర నియోజకవర్గపు నాయకులు కేతంరెడ్డి వినోద్ కుమార్, దుగ్గిశెట్టి సుజయ్ బాబు, జనసేన పార్టీ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పార్టీ పీఏసీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



నర్సీపట్నం, (జనస్వరం) : రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గ ఇంఛార్జ్ రాజానా వీర సూర్య చంద్ర ఆధ్వర్యంలో నర్సీపట్నంలో జనసేన నాయకులతో కలిసి ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అని, మూడేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన అధ్యయనం తర్వాత 1947 నవంబర్ 26 అప్పటి పార్లమెంట్ దీనిని ఆమోదిస్తే 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందని, రాజ్యాంగంలోని పీఠిక మరియు ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ప్రాథమిక బాధ్యతలు ప్రజలకు కవచాలు అయితే మిగిలిన విభాగాలు రాజ్యాన్ని తీర్చిదిద్దడానికి కావలసిన మార్గాలని ఆనాడు అంబేద్కర్ అన్నారని, శాసనాలు చేసేటప్పుడు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదేశిక సూత్రాల్లో పొందుపరచాలని సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం కల్పించడం ద్వారా ప్రజల సంక్షేమం పెంపొందించాలని, సంపద ఏ కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకూడదని అందరికీ అందేటట్లు చూడడం, పని అందేటట్లు చూడటం, విద్య కు అవకాశం కల్పించడం, వ్యవసాయాన్ని అభి వృద్ధి చేయటం, మన దేశాన్ని ఒకే తాటిపై నడి పించే రాజ్యాంగమన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పుడు కూడా బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని జనసేన పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తూ ఉంటారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు పూడి చక్రవర్తి, ఉగ్గిన రమణ, కొత్తకోట రామ శేఖర్, పి.నాగు, అల్లు నరేష్, మాకి రెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

# వర్షాల వల్ల ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



ముమ్మిడివరం, (జనస్వరం) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాట్రేనికోన మండలం తిమ్మాపురం గ్రామంలో వృద్ధురాలు సంసాని సూర్యకాంతం నివసించే గృహం కూలిపోవటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర జనసేనపార్టీ పీఏసీ సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జి పితాని బాలకృష్ణ ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి 25 కేజీల బియ్యం, కిరాణా సామాన్లు, కట్టుకోవడానికి బట్టలు, దుప్పట్లు, అదే విధంగా 3000 రూపాయల నగదు బాధిత కుటుంబసభ్యులకు అందచేశారు. రామస్వామితోటకు చెందిన జనసేనపార్టీ సభ్యుడు మట్టా లోవరాజు గృహం పరిశీలించి ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం, 1000 నగదు అందచేశారు. అదే విధంగా రామస్వామి తోట శివారులో నివాసం ఉండే వృద్ధురాలు పెయ్యాల ముకుందం అనే ఆమె గృహం వర్షాలకు పూర్తిగా మునిగిపోయి ఉంటే ఆమెను పలకరించి ఓదార్చి ఆమెకు 25 కేజీల బియ్యం, 1000 రూపాయలు నగదు అందచేశారు. వెంకమ్మ చెరువు వద్ద జనసేన కార్యవర్గ సభ్యుడు గుత్తుల దుర్గాప్రసాద్ తాతయ్య ఇటీవల మరణిస్తే ఆ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం, కొంత నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు వల్ల పాడైపోయిన ఇళ్ళు, అలాగే వరి పంట పొలాలకు అధికారులను పంపి సర్వే చేయించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం బాధితులకు పరిహారం అందజేయాలని అదే విధంగా ముంపు గ్రామాలలో అంటురోగాలు రాకుండా పంచాయతీ వారు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జక్కంశెట్టి బాలకృష్ణ, మండల జనసేనపార్టీ కన్వీనర్ మోకా బాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు కాయల బలరాం, మండల కార్యదర్శి సంసాని పాండు రంగారావు, మండల ప్రచార కార్యదర్శి అడపా సాయి, బిమండల కోశాధికారి గిడ్డి రత్నశ్రీ, మండల కార్య నిర్వాహక కార్యదర్శి భీమాల సూర్యనాయుడు, పిల్లి గోపి, కార్యనిర్వాహక సభ్యులు బద్రి నాయుడు, మచ్చ శ్రీను, గుర్రాల బాలరాజు, అదే విధంగా జనసేన నాయకులు గోదాసి పుండరీష్, దూడల స్వామి, నూకల దుర్గబాబు, అంగాని నరసింహమూర్తి, బళ్ల కుమార్, పాలెపు దనుంజయ, ఓగురి భాగ్యశ్రీ, నూతనబాబు,కడలి వెంకటేశ్వరరావు, పొలిశెట్టి శ్రీనివాసరావు, జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు అదేవిధంగా గ్రామస్తులు సంసాని సత్యనారాయణ, సంసాని శ్రీనివాసరావు, సంసాని వెంకటేశ్వరరావు, సంసాని సూరిబాబు, సంసాని సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# వరద నష్టంపై ప్రభుత్వానివి కాకి లెక్కలు.. హెలీకాప్టర్ లెక్కలు..

**జనసేనపార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**



**తిరుపతి, (జనస్వరం) :** వరద నష్టం విషయంలో వైసీపీ ప్రభుత్వం కేంద్రానికి పంపిన నివేదిక మొత్తం అసంపూర్తిగా ఉందని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. సీఎం హెలికాప్టర్ లో తిరిగేసి, హెలికాప్టర్ లెక్కలు వేశారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు లెక్కలను కాకి లెక్కలు అంటారు.. వైసీపీ ప్రభుత్వ లెక్కల్ని ఇక హెలికాప్టర్ లెక్కలు అనాలన్నారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితికి పూర్తి భిన్నంగా ప్రభుత్వ నష్టం గణాంకాలు ఉన్నాయన్నారు. రూ.6,064 కోట్ల నష్టం వాటిల్లితే ఒక్కో జిల్లా కలెక్టర్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ఎలా చేతులు దులుపుకుంటారని ప్రశ్నించారు. వ్యవసాయ రంగానికిగానీ, పాడి పరిశ్రమకుగాని జరిగిన నష్టంపై ఎక్కడా స్పష్టత లేదన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం మధ్యాహ్నం మీడియా సమావేశం నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జనసేన పార్టీ మొదటి విడత పర్యటన వివరాలు పాత్రికేయులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వం వరద నష్టంపై కేంద్రానికి పంపిన నివేదిక మొత్తం పూర్తిగా అస్పష్టంగా ఉంది. ఆ నివేదికలో మొత్తం 26 మంది గల్లంతయ్యారని, 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, తక్షణ సాయంగా రూ.వెయ్యి కోట్ల సహాయం కావాలని నివేదికలో పేర్కొన్నారు. ఆ నివేదిక ఎంత హాస్యాస్పదంగా ఉందంటే క్షేత్ర స్థాయిలో మేము తిరిగినప్పుడు ఇప్పటి వరకు నష్టంపై ఎలాంటి అంచనాలు వేయలేదని ప్రజలు చెప్పారు. ఎన్ని ఇళ్లు కొట్టుకుపోయాయి. ఎన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. వ్యవసాయం, పాడి పరిశ్రమకు ఎంత నష్టం వాటిల్లింది అనే అంశంపై స్పష్టత లేకుండా, క్షేత్ర స్థాయిలో చేయాల్సిన సాయాన్ని ఈ ప్రభుత్వం విస్మరించింది.

**రూ.10 వేలు కట్టాలని ఇబ్బందిపెట్టారు**

భారీ వర్షాలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించిన రోజున ఈ ప్రభుత్వం ప్రజల్ని అప్రమత్తం చేయకుండా, వాలంటీర్ వ్యవస్థను వన్ టైమ్ సెటిల్మెంట్ల కోసం ఇంటింటికీ తిప్పింది. రూ. 10 వేలు కట్టాలని ప్రజల్ని ఇబ్బంది పెట్టింది. కడప జిల్లా మందపల్లి గ్రామంలో పర్యటించినప్పుడు రామన్న నాగేశ్వర అనే ఓ పాడి రైతుని పరామర్శించారు. అతనివి, అతనికి పొరుగున్న ఉన్నవారివీ కలిపి 60కి పైగా జెర్సీ ఆవులు కొట్టుకుపోయాయి. ఇద్దరు రైతులవే 60 పాడి పశువులు కొట్టుకుపోతే ప్రభుత్వ లెక్కల్లో కడప జిల్లా మొత్తం 570 పశువులు మాత్రమే నష్టపోయినట్టు చెబుతోంది. ఇవి కాకిలెక్కలు, హెలికాప్టర్ లెక్కలు కాక ఏంటి? నిజంగా రూ.ఆరు వేల కోట్లకు నష్టం జరిగితే చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు రూ. 2కోట్లు, కడప జిల్లా కలెక్టర్ కు రూ. 2.5 కోట్లు ఇచ్చి ఎలా చేతులు దులుపుకుంటారు? కేవలం ఇసుక మాఫియా కోసం ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. అంత ఇసుక వచ్చి పడిపోతే మా పొలాల పరిస్థితి ఏంటి? కౌలు రైతుల పరిస్థితి ఏంటి? ఇప్పటికే రూ. 40 వేలు కౌలు చెల్లించారు. అది మీ నివేదికలో ఎక్కడ ఉంది. పశు సంపద కోల్పోయిన కుటుంబాల గురించి మీ నివేదికలో లెక్క ఎక్కడ ఉంది. నివేదికలు రూపొందించాల్సిన యంత్రాంగం ఏమైపోయింది. వాలంటీర్లు ఏమైపోయారు. అటు ప్రజా ప్రతినిధులు చూస్తే ఎవరి వ్యాపారాల్లో వారు బిజీగా ఉన్నారు. మంత్రులు, శాసన సభ్యులు క్షేత్ర స్థాయిలో ఎక్కడా కనబడటం లేదు. ఈ నివేదిక మొత్తం హడావిడిగా ఏరియల్ సర్వే చేసి హెలికాప్టర్ నుంచి చూసి తయారు చేసినట్టు ఉంది. క్షేత్ర స్థాయిలో ఎలాంటి అధ్యయనం జరగలేదని ప్రజలు చెబుతుంటే నష్ట నివేదిక ఎలా తయారు చేశారు. ఒక్క అధికారి కూడా బాధితుల ఇంట్లో అడుగు పెట్టింది లేదు. ఇళ్లలోకి వచ్చి చూడమని బతిమాలినా అధికారులు ఇంటిలో అడుగుపెట్టడం లేదని మందపల్లి గ్రామస్తులు మా ముందు వాపోయారు. అంచనా ఎలా వచ్చింది.

**ముఖ్యమంత్రికి టైమ్ లేదా?**

ఎలక్షన్ అప్పుడు ప్రజల్ని మభ్యపెట్టడానికి మంత్రులు, శాసన సభ్యుల్ని చేసిన ప్రయత్నాలు ఇప్పుడు వారిని ఆదుకోవడానికి ఎందుకు చేయలేకపోతున్నారు. ప్రజలు అధికారుల కోసం ఎదురుచూడడం లేదు. వారు కలెక్టరుకో, ఆర్డీవోకో ఓటు వేయలేదు. ఓటు వేసింది ముఖ్యమంత్రికి. కడప జిల్లాకు ఇంత నష్టం జరిగితే గ్రామాలకు గ్రామాలు పరామర్శించడానికి శ్రీ జగన్ రెడ్డి గారికి సమయం దొరకలేదు. జరిగిన నష్టానికి పరిహారం ఎంత వస్తుందో తెలియక రైతాంగం ఆందోళనలో ఉన్నారు. అధికారుల తీరు చూస్తే ఇంటింటికీ తిరిగి పూర్తిగా కూలిన ఇళ్లు, మృతుల లెక్కల మినహా పాక్షికంగా దెబ్బ తిన్న ఇళ్ల గురించి పట్టించుకోవడం లేదు. ఇళ్లలో తడిసి ముద్దయిన ధాన్యాన్ని చూడడం లేదు. విపత్తు సంభవించి ఆరు రోజులు గడచినా చాలా ప్రాంతాల్లో ఇప్పటి వరకు వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయలేకపోయారు. ఇది పూర్తిగా పాలకుల వైఫల్యమే. ఎక్కడ చూసినా ప్రజలు నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు. వారి ఆవేదన వింటుంటే ప్రభుత్వంలో ఉన్నవారు గానీ, యంత్రాంగం గానీ ఏ విధంగానూ ధైర్యం నింపడం లేదు. తిరుపతి మహానగరమన్నారు, స్మార్ట్ సిటీ అన్నారు. అది ఎక్కడా కనబడడం లేదు. పాలకులు అహంకాంపూరితంగా ప్రవర్తిస్తున్నారు. చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి, యథేచ్ఛగా భూ కబ్జాలకు పాల్పడ్డారు. కొత్తగా ఒక గండి తవ్వి నీటిని మళ్లించి ప్రజల్ని మభ్యపెట్టాలని చూశారు. దాని వల్ల సామాన్య ప్రజలు పడిన కష్టాలు వర్ణనాతీతం.

**ఆ పదవిలో కొనసాగే అర్హత లేదు**

మన ముఖ్యమంత్రి వయసు 48 సంవత్సరాలు. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ వయసు 68 సంవత్సరాలు. ఆయన స్వయంగా గొడుగు పట్టకుని వీధి వీధికీ తిరిగి ప్రజల కష్టాన్ని తీర్చే ప్రయత్నం చేస్తే మీరెందుకు ప్యాలెస్ నుంచి కదలరు. ప్రజానీకానికి ఎందుకు అందుబాటులో ఉండరు. మిమ్మల్ని చూసి.. మీ బాటలోనే ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ప్రజల్ని పట్టించుకోవడం మానేశారు. ముఖ్యమంత్రి వెంటనే శాసనసభ సమావేశాలు ముగించుకుని క్షేత్ర స్థాయిలో నష్టపోయిన వారికి అండగా నిలబడాలి. ఈ రోజుకీ గల్లంతైన వారి సమాచారం లేదు. ఏడు రోజులు అయిపోయింది. గల్లంతైన వారి కుటుంబాల పరిస్థితి ఏంటి? మంచి మనస్తత్వం, పరిపాలన దక్షత, తక్షణం స్పందించే గుణం లేనప్పుడు ముఖ్యమంత్రికి ఆ పదవిలో కొనసాగే అర్హత కూడా లేదు. ప్రభావిత గ్రామాలకు వెళ్లలేని పరిస్థితులు ఏమీ లేవు. అక్కడ వచ్చిన విపత్తు పూర్తిగా మానవ తప్పిదం. ఉద్దేశపూర్వకంగా చేసింది. ఎక్కువగా నష్టపోయిన ప్రాంతాల్లో తిరిగాం, వరద ప్రభావిత గ్రామాల్లోకి వెళ్లాం. యంత్రాంగం సహాయక కార్యక్రమాలు అందిస్తున్నారు. కానీ ప్రజలకు భరోసా కల్పించలేకపోతున్నారు. ఈ రోజుకీ గ్రామాల్లో కరెంటు లేదు. ముఖ్యమంత్రి దాటవేత ధోరణితో ప్రవర్తిస్తున్నారు తప్ప ప్రజలకు అండగా నిలబడాలన్న పద్ధతి ఎక్కడా కనబడడం లేదు.

**ప్రజలే గొప్పగా స్పందిస్తున్నారు**

శాసనసభ సమావేశాలను పూర్తిగా రాజకీయ కోణంలో చూస్తున్నారు. నిన్నటి సభ కేవలం సినిమా టిక్కెట్ల బిల్లు ప్రవేశపెట్టడం కోసం పొడిగించారు. ప్రభుత్వం ఉన్నది దీని కోసమేనా. క్షేత్ర స్థాయిలో పర్యటించారా? ప్రజలకు సహకారం అందించారా? ప్రభుత్వం కంటే ప్రజలు గొప్పగా స్పందిస్తున్నారు. వారి వంతు సాయం అందించి వెళ్తున్నారు. ఎన్ఆర్ఐలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తోడ్పాటు అందిస్తున్నారు. ఎవరైనా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తేనే వాస్తవాలు తెలుస్తాయి. కేవలం అధికార యంత్రాంగం లెక్కల మేరకు పాలిస్తే నష్టపోతారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చిత్తూరు, కడప జిల్లాలో మా నాయకులు ప్రతిక్షణం సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గ్రామాల్లో ప్రజలు ప్రజాస్వామ్యయుతంగా చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లి జరిగిన దుర్ఘటన మీద సీబీఐ ఎంక్వయిరీ, విజిలెన్స్ ఎంక్వయిరీ గానీ వేయించమని అడుగుతున్నారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికార యంత్రాంగం సరైన సమయానికి గేట్లు ఎత్తేలేకపోయారు. రాత్రి పూట జరిగి ఉంటే వందల సంఖ్యలో కొట్టుకుపోయే వారు. కుటుంబాలకు కుటుంబాలు కనబడకుండా పోయేవి. ఇసుక మాఫియాను కాపాడడం కోసం ప్రజలను అప్రమత్తం చేయకుండా, అధికార యంత్రాంగాన్ని నిద్రలోకి తీసుకువెళ్లి ప్రజల్ని ఫోన్ చేసి బెదిరించి గేట్లు ఎత్తనీయకుండా చేశారు. ఇంత దారుణమైన పరిస్థితులు ఎక్కడా చూడలేదు.

**ఎల్జీ పాలిమర్స్ తరహాలో రూ.కోటి పరిహారం ఇవ్వాలి**

చిత్తూరు జిల్లాకు చెందిన ఓ పెద్ద మంత్రి పవన్ కళ్యాణ్ ఎందుకు సహకారం అందించలేదని అడుగుతున్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడండి. కలెక్టర్‌కు మొదటి ఫోన్ కాల్ చేసింది మా జనసైనికులే. బోట్ల కోసం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వెంటపడింది మా జనసైనికులే. క్షేత్రస్థాయిలో నిత్యావసరాలు తీసుకువెళ్లి బాధితులను ఆదుకుంది మా జనసైనికులే. ఇలాంటి సమయంలో కూడా రాజకీయాలు చేయాలా? ప్రతి ఒక్కరు బాధ్యతగా స్పందించాలి. 151 మంది ఎమ్మెల్యేల మెజారిటీ మీకు ఉంటే మా జనసైనికులు ఇంటింటికీ తిరిగి సాయం అందించడం ఎందుకు? మృతులకు రూ.5 లక్షల సాయం ఇస్తున్నామంటున్నారు. ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగినప్పుడు ముఖ్యమంత్రి హడావిడిగా విశాఖ వెళ్లి ఒక్కొక్కరికీ కోటి రూపాయిలు ఇచ్చారు. ఇక్కడ ఆ సాయం ఎందుకు చేయలేకపోతున్నారు. ఒక రాజకీయ పార్టీగా మేము చేయగలిగింది చేస్తాం. ప్రభుత్వ తీరుని జనసేన పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. జనసేన పార్టీ తరఫున రెండు విడతలుగా పర్యటన ఉంటుంది. మొదటి విడత మా పర్యటన ముగిసిన తర్వాత పవన్ కళ్యాణ్ స్వయంగా వచ్చి బాధితుల తరఫున ప్రభుత్వం మీద పోరాటం చేస్తారు. రాజధాని వ్యవహారంలో హైకోర్టు తీర్పు ప్రతికూలంగా వస్తుందేమో అని భయపడే సాంకేతికంగా ప్రభుత్వం వెనకడుగు వేసింది.

రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతులను కించపర్చారు. అనాలోచిత నిర్ణయాలతో హడావిడిగా బిల్లులు తెచ్చారు. ఇప్పుడు అక్కడా రివర్స్ టెండరింగ్ విధానం తెచ్చారు. రాజధానుల బిల్లులు వెనక్కి తీసుకున్నారు. మండలి రద్దు బిల్లు వెనక్కి తీసుకున్నారు. శాసనసభలో సభాపతి ఒక కస్టోడియన్ లా ఉండాలి. సభ సజావుగా ఇచ్చేలా, సమాన అవకాశాలు ఇవ్వాలి. సభాపతిగారు ఆలోచించాలి. మన రాజ్యాంగంలో, పార్లమెంటరీ ప్రొసీజర్లో ప్రతిపక్ష నాయకుడికీ సమాన స్థానం ఇచ్చారు.

# రాజధాని రైతుల మహాపాదయాత్రలో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**నెల్లూరు, (జనస్వరం) :** రాజధాని కోసం జీవితాలను త్యాగం చేసి భూములు ఇచ్చిన రైతులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులతో ఒప్పందం చేసుకున్న తరవాత వెనక్కిపోయినప్పుడు వారికి అండగా నిలబడాలని తెలిపారు. రైతులను మోసం చేసే విధంగా ప్రభుత్వాలు ప్రవర్తించకూడదన్నారు. న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు అంటూ అమరావతి నుంచి తిరుపతి వరకు రాజధాని రైతులు చేపట్టిన మహా పాదయాత్రలో శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లాలో మనోహర్ పాల్గొన్నారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు, పీఏసీ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, అసెంబ్లీ నియోజక వర్గాల ఇంచార్జులు, నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, వీర మహిళలు వెంటరాగా కోవూరు తాలూకా సెంటర్ నుంచి బజార్ సెంటర్ వరకు రైతులతో కలిసి నడిచారు. అనంతరం బజార్ సెంటర్‌లో నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం గర్వపడే రాజధాని కావాల్సిన అమరావతి వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి బలైంది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు రైతులు చేస్తున్న పాదయాత్రను బలపర్చడానికి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజధాని కోసం త్యాగాలు చేసి భూములు ఇచ్చిన రైతులను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్న విషయాన్ని పవన్ కళ్యాణ్ పదే పదే చెబుతూ ఉంటారన్నారు. బాధ్యత అంటే ప్రభుత్వ ఒక ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత వచ్చిన ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం రైతాంగాన్ని మేలు చేసే విధంగా ఉండాలి తప్ప ఆ రైతుల్ని మోసం చేసే విధంగా ఉండకూడదన్నారు.



# ఆపత్కాలంలో ప్రజలను ఆదుకున్న ఏకైక పార్టీ జనసేన

**- ప్రకృతి విపత్తులతో బాధల్లో ఉన్నవారి కోసం జన సైనికులు నిస్వార్థంగా పని చేశారు.**

**- నెల్లూరు జిల్లా క్రియాశీలక సభ్యుల సమావేశంలో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**



**నెల్లూరు, (జనస్వరం) :** ఆపత్కాలంలో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో జనసైనికులు అందరి కంటే ముందు నిలిచారని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ కార్యకర్తలను అభినందించారు. కేవలం ఇసుక మాఫియాకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే ప్రాజెక్ట్ గేట్లు తీయడంలో అలసత్వం వహించారని, ఫలితంగా గ్రామాలన్నీ ముంపు పాలయ్యాయని స్పష్టం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం నెల్లూరులో జిల్లా క్రియాశీలక సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి దిశానిర్దేశం చేశారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ “ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజలు నీట మునిగి తీవ్ర కష్టాల పాలయ్యారు. పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం జరిగినా తన సొంతజిల్లాలో బాధితులను పరామర్శించేందుకు యువకుడైన ముఖ్యమంత్రి అలసత్వం చూపారు. పొరుగున ఉన్న తమిళనాడులో అక్కడి ముఖ్యమంత్రి 68 ఏళ్ల వయసులో ప్రజల మధ్య ఉంటున్నారు. ఇక్కడ మాత్రం నామమాత్రంగా హెలికాప్టర్ ద్వారా చూసి కాకి లెక్కలు వేశారు. ఘోర విపత్తు వల్ల అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. మంత్రులు, ఎమ్మెల్యేల జాడ లేదు. ఇలాంటి సమయంలో స్వచ్ఛంద సంస్థలు, సాధారణ ప్రజలే వరద బాధితులను ఆదుకున్నారు. ముఖ్యంగా జనసైనికులు, వీర మహిళలు బాధితుల కోసం శ్రమించిన తీరు ప్రశంసనీయం. ఇలాంటి సేవా కార్యక్రమాలే కార్యకర్తలను ప్రజలకు చేరువ చేస్తాయి. వందల సంవత్సరాల క్రితం నుండి నడుస్తున్న పార్టీలతోపాటు ఇరవై ముప్పై సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీలు ఉన్నాయి. కానీ కార్యకర్తల గురించి ఆలోచించే ఏకైక పార్టీ జనసేన మాత్రమే. ప్రతీ క్రియాశీలక కార్యకర్తల కుటుంబం కోసం ఐదు లక్షల ప్రమాద బీమా చేయించిన పెద్ద మనసు పవన్ కళ్యాణ్‌ది. స్వార్థం, స్వలాభం, ఓట్ల కోసం కాకుండా మార్పు కోసం పని చేస్తూ ఉన్నత లక్ష్యం ఆధారంగా ప్రజలకు సేవ చేసేందుకు పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు.

**ప్రమాదంలో మరణించిన క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి రూ.5 లక్షలు**

నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని బాలాజీ నగర్‌కు చెందిన క్రియాశీలక సభ్యుడు పి.రవి శంకరరావు కొద్ది నెలలకిందట ప్రమాదవశాత్తూ మరణించారు. ఆయన కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కును నాదెండ్ల మనోహర్ అందించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నవారికి జనసేన పక్షాన నిత్యావసరాలు అందించారు.

# రోడ్లు మరమ్మతులు చేపట్టాలి



**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం ప్రధాన కూడలైన జిల్లా కలెక్టరేట్ నుంచి కామాక్షి నగర్ మీదుగా అయ్యన్నపేట జంక్షన్ వరకు రోడ్డు అంతా అస్తవ్యస్తంగా ఉండటంతో వెంటనే రోడ్లు మరమ్మతులు చేపట్టాలని జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణా రావు(బాలు) ఆధ్వర్యంలో జిల్లా రోడ్లు, భవనాలశాఖ, కార్యనిర్వాహక ఇంజనీర్ జివి రమణకు శనివారం ఉదయం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అయ్యన్నపేట జంక్షన్‌కు వెళ్లే రహదారి మొత్తం చాలా దారుణంగా మారిందని, అటు వైపుగా వెళ్లే వాహన చోదకులు అవస్థలు వర్ణనాతీతమని, ఎన్నో ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఈ రహదారి దర్శనం ఇస్తుందని జిల్లా కేంద్రంలో అందునా కలెక్టర్ కార్యాలయం సమీప రహదారులను కూడా బాగు చేయకుండా జిల్లా యంత్రాంగం అశ్రద్ధ వహిస్తున్నారని, అందుమూలన ఈ సమస్యను తీసుకురావడం కోసం ఈ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నామని తెలిపారు. అలాగే అదే దారిలో కామాక్షి నగర్ లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ వద్ద కనీసం వేగ నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్స్ వేయాలని అక్కడ విద్యార్థుల తల్లి దండ్రుల తరఫున మేము మీకు తెలియజేస్తున్నామని,స్కూల్ తెరిచే సమయంలో అలాగే స్కూల్ విడిచాక విద్యార్థులతో అక్కడ ఉన్న దారంతా కాస్త గందరగోళంగా ఉంటుందని, ఆ దారిలో వెళ్లే వాహనాలు వేగంగా వెళ్లడం వల్ల విద్యార్థులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, అందుమూలాన స్కూల్ వద్ద, అయ్యన్నపేట జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ వేయాలని కోరుతున్నామని తెలిపారు. గత కొద్ది నెలలుగా జిల్లాలో అనేక రహదారులు అస్తవ్యస్తంగా మారాయన్న సంగతి ప్రజలందరికీ విధితమేనని.. అనేకమార్లు వినతి పత్రాలు ఇస్తున్నా సరైన స్పందన ప్రభుత్వం నుండి కరువైందని వాపోయారు. ఇప్పటికైనా ఈ రహదారులు మరమ్మత్తులు చేసి ప్రజల అసౌకర్యాన్ని తీర్చాలని జనసేన తరఫున డిమాండ్ చేస్తున్నామని లేదంటే రోడ్లు మరమ్మతులు చేపట్టేవరకు జనసేన పార్టీ పోరాడుతోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఝాన్సీ వీరమహిళ, జనసేన రాష్ట్ర చేనేత వికాస విభాగ కార్యదర్శి కాటం అశ్విని, జనసేన పార్టీ యువ నాయకులు దాసరి యోగేష్, బూర్లీ వాసు, రవి రాజ్ చౌదరి, లావుడి నిరంజన్ కుమార్, లోపింటి కళ్యాణ్, బూర వాసు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో జనసేన ఫ్లోర్ లీడర్‌గా వసంత లక్ష్మి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా దల్లి గోవింద రెడ్డి

**విశాఖపట్నం, (జనస్వరం) :** విశాఖపట్నం మహానగర పాలక సంస్థ (జీవీఎంసీ) కౌన్సిల్‌లో జనసేన ఫ్లోర్ లీడర్‌గా భీశెట్టి వసంతలక్ష్మి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా దల్లి గోవింద రెడ్డిలను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించారు. మున్సిపల్ కార్పొరేషన్ల కౌన్సిల్ లో జనసేన పార్టీ నుంచి నియామకం జరుగుతున్న తొలి పదవులు ఇవే. జనసేన పార్టీలో వీర మహిళలకు పార్టీ అధ్యక్షులు ఎనలేని ప్రాధాన్యాన్ని ఇస్తున్న సంగతి విదితమే. పార్టీ కమిటీలలో కూడా వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తున్నారు. 33 శాతం పదవులలో వీర మహిళలను నియమించాలని కూడా నిర్దేశించారు. మహిళా సాధికారతను గౌరవిస్తూ పోరాటపటిమ కలిగిన వీర మహిళ వసంత లక్షిని జనసేన ఫ్లోర్ లీడర్‌గా ఎంపిక చేశారు. జనసేన పార్టీపై గంగపుత్రులు అవిభాజ్యమైన ప్రేమానురాగాలను చూపుతుంటారు. గంగవరంలో గంగపుత్రులు అధికంగా ఒక రకంగా చెప్పాలంటే ఆ ప్రాంతమంతా మత్స్యకారులే నివసిస్తుంటారు. కార్పొరేషన్ ఎన్నికలలో వారు జనసేన అభ్యర్థిని గెలిపించుకున్నారు. అందుకు కృతజ్ఞతాపూర్వకంగా గంగవరం డివిజన్ నుంచి ఎన్నికైన దల్లి గోవింద రెడ్డిని డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఎంపిక చేశారు. మత్స్యకారుల పట్ల తనకున్న అభిమానాన్ని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అకుంఠిత దీక్షతో వసంత లక్ష్మి, గోవిందరెడ్డి కృషి చేస్తారని విశాఖ నగర వాసులకు తెలియచేస్తూ వారిరువురికి పవన్ కళ్యాణ్ శుభాశీస్సులు అందచేశారు.

# నకిలీ విత్తనాలతో మోస పోయిన రైతుకు ఆర్థిక సాయం అందించిన జనసేన నాయకుల



**కర్నూలు, (జనస్వరం) :** కర్నూలు జిల్లా వెలుగోడు మండలం గుంత కందాల గ్రామంలో రైతు వెంకటేష్ నాయక్, మొక్కజొన్న పంట వేశాడు. ఆ రైతు కు మొత్తం అయినా ఖర్చు రూ.70,000లు కానీ అతనికి వచ్చిన పంట కేవలం రూ.5,000 వేలు మాత్రమే నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతు వెంకటేష్ నాయక్, అతని గురించి తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు తలా ఒక చేయి వేసి ఆ రైతు వెంకటేష్‌నాయక్‌కు జనసేన పార్టీ తరుపున రూ.10,000లు ఆర్థిక సాయం చేశారు. ఎలాంటి పదవులు లేనప్పటికీ సాటి మనిషిని ఆదుకోవాలంటే ఒక జనసేన పార్టీకే సాధ్యమని ఆ గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరుకు రైతుల బకాయిలు చెల్లించాలి




**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం జిల్లా సీతానగరం మండలం లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ చెరుకు రైతుల బకాయిలు చెల్లించాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో రైతులను కలుపుకొని సీతానగరం నుండి లచ్చయ్యపేట వరకు పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఈ పాదయాత్రలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు, వివిధ మండలాల మరియు నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు. సీతానగరం మండలంలో గల వివిధ గ్రామాల రైతులు పొలంలో ఉన్న మట్టిని ముడుపులుగా కట్టి లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ముడుపుగా చెల్లించారు. ఆలయంలో రైతులు మరియు జనసేన నాయకులు చెరుకు బకాయిలు చెల్లించాలని, అలాగే ఫ్యాక్టరీ నడిపే విధంగా చూడాలని స్వామి వారిని వేడుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కాసేపు స్వామివారికి భజన కార్యక్రమం చేశారు. షుగర్ ఫ్యాక్టరీ ఆవరణంలో చెరుకు మొక్కలు నాటి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం జనసేన నాయకులు, పార్వతీపురం నియోజకవర్గం, బొబ్బిలి, కురుపాం నియోజకవర్గాల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ పనులను పూర్తి చేయాలి



**సామర్లకోట, (జనస్వరం) :** పటణంలో, సామర్లకోట నుండి పిఠాపురం వెళ్లే రహదారి వంతెన కూలిపోయి కొన్ని నెలలు అవుతున్న, నిర్మాణ పనులు నత్తనడకన జరుపుతూ కాలయాపన చేస్తున్నా రని వంతెన ప్రక్కన నిర్మించిన నడక మార్గం కూడా వర్షాలు కారణంగా కొట్టుకొని పోయినది. సదరు మార్గం కూడా లేక అనేక మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. వెంటనే మట్టి మార్గం బాగు చేయాలని సామర్లకోట మున్సిపాల్ కమీషన్‌కి, ఆర్‌అండ్‌బీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇంచార్జి తుమ్మల బాబు, జిల్లా కార్యదీర్శులు పిట్టా జానకి రామారావు, రాజన్న, టౌన్ ప్రెసిడెంట్ సరోజ వాసు, తుమ్మల ప్రసాద్, మోటూరి నగేష్, నాగబాబు, గణేష్ నున్నా, సామర్లకోట పట్టణ జనసేన వీరమహిళలు పెంకే వెంకట లక్ష్మీ, చోడే ఇందిరా, రాయుడు శ్రీదేవి, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన శరణార్ధులకు దుప్పట్లు పంపిణీ



కాకినాడ, (జనస్వరం) : శీతాకాలంలో రోడ్డు పక్కన శరణార్ధుల కోసం నిన్న రాత్రి కాకినాడలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేసిన జనసైనికులు. ఈ కార్యక్రమానికి జనసేన వీరమహిళ, జనసేనపార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి శ్రీనివాస్ చేతులమీదుగా ప్రారంభించి శరణార్ధులకు దుప్పట్లు అందజేశారు. వారు మాట్లాడుతూ జనసేన కుటుంబంలో నా ఆత్మీయ సోదరులు మంచితనం, మానవత్వంతో ఎప్పుడు సమాజ శ్రేయస్సుకోసం ఆలోచించే యువనాయకులు బుచ్చిరాజు మల్లిరెడ్డి, క్రిరీ చక్రధర్, వల్లభ శెట్టి వెంకటేష్, గంగాధర్, వీరబాబు ఈ దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి వారి మానవత్వ విలువలు చాటుకున్నారు. సొంత తోబుట్టువులా నన్ను ఎప్పుడు ఆదరిస్తూ, గౌరవించి, ఎప్పుడు నీ వెంట మేమున్నామంటూ ప్రోత్సహించే సోదర జనసైనికులకు సుంకర కృష్ణవేణి ధన్యవాదములు తెలియజేశారు.

## అస్వస్థతకు గురైన పిల్లలను పరామర్శించిన ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కాంతి శ్రీ



ఎచ్చెర్ల, (జనస్వరం) : లావేరు మండలం లక్ష్మీపురం పంచాయితీ పరిధిలో నేతేరు అంగన్వాడీ కేంద్రంలో కోడి గుడ్లు, పాలు తీసుకోవడంతో పదిమంది పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం పిల్లలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిసి మరుక్షణం గవర్నమెంట్ హాస్పిటల్‌కి చేరుకొని బాధిత పిల్లలని, వాళ్ల కుటుంబాల్ని కలిసి జరిగిన ప్రమాదం గురించి వైద్యులతో మాట్లాడి వాళ్లకి మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ పిల్లల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పిన ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కాంతి శ్రీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన ఆహార పదార్థాలు ఇవ్వట్లేదని తరచూ ఈ సంఘటనలు ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్నాయని ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరచి భావితరాల పౌరుల బంగారు భవిష్యత్తు పైన శ్రద్ధ చూపాలని, ఇలాంటి సమస్యలు మళ్లీ మళ్లీ ఉత్పన్నం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో లావేరు మండల నాయకులు బార్నాల దుర్గరావు, సూర్య, బాబాజీ అలాగే సాయి, నిఖిల్, జయప్రకాశ్, తిరు జనసైనికులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ ఇసుక దాహంతోనే గ్రామాలు కొట్టుకుపోయాయి

### నాదెండ్ల మనోహర్

కడప, (జనస్వరం) : అధికారంలో ఉన్న వారి ఇసుక దాహం విపరీతమైన ధన దాహం కారణంగానే గ్రామాలకు గ్రామాలు కొట్టుకుపోతున్నాయని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కృత్రిమ ఇసుక కొరత తీసుకువచ్చి తద్వారా సృష్టించిన విధ్వంసం పచ్చటి కుటుంబాల్లో విషాదం నింపిందన్నారు. ఇసుక మాఫియాలో రాజకీయ నాయకుల ప్రమేయం కారణంగా దోపిడి పెరిగిపోయిందన్నారు. అధికార పార్టీకి చెందిన ఏ నాయకుడికీ ఈ విపత్తు ప్రకృతి వల్ల వచ్చిందని చెప్పే నైతిక ధైర్యం లేదన్నారు. బుధవారం అన్నమయ్య డ్యాం కట్ట తెగి వచ్చిన వరదల కారణంగా భారీగా నష్టపోయిన కడప జిల్లా, ఎగువ మందపల్లి గ్రామంలో జనసేన పార్టీ డాక్టర్స్ సెల్ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సందర్శించారు. మందపల్లి గ్రామంలో వరదలు సృష్టించిన విలయానికి 12 మంది ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో ఇళ్లు నేలమట్టం అయ్యాయి. వందల సంఖ్యలో పశువులు కొట్టుకుపోయాయి. ఆ గ్రామంలో పర్యటన సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "అధికారులు ప్రజలకు ఆలస్యంగా సమాచారం అందించారు. రెండు మూడు రోజుల ముందు అప్రమత్తం చేసి ఉంటే ఎవరికి వారు జాగ్రత్త పడేవారు. ఇంత మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చేది కాదు.



అక్రమార్జన ధ్యేయంగా రాజకీయ నాయకులు చేసిన పనుల వల్లే ఇలాంటి పరిస్థితులు దాపురించాయి. ప్రజలంతా ఆ విషయాన్ని గమనించాలి. ముఖ్యమంత్రి చిన్న చిన్న ఎలక్షన్ కోసం గ్రామాల్లో, పట్టణాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలను ఇంఛార్జులుగా పెట్టి, మకాం వేయించి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసి మరీ ఓట్లు వేయించుకుంటున్నారు. మరి ప్రజలకు ఆపద వచ్చినప్పుడు ఒక్క మంత్రి కూడా గ్రామాల్లో ఎందుకు మకాం వేయడం లేదు? శాసన సభ్యులు ఎందుకు ఈ ప్రాంతాలకు వచ్చి తిరగడం లేదు. ప్రజలు మంచి ప్రభుత్వం కోసం, పరిపాలన అందిస్తారన్న నమ్మకంతో ఓటు వేశారు. అధికార యంత్రాంగాన్ని చూసి ఓటు వేయలేదు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్న వారి వ్యవహార శైలి చూస్తే విచిత్రంగా అనిపిస్తోంది. వారి వ్యాపారం కోసం వేసిన ఎత్తుగడల వల్ల ఇంత నష్టం వాటిల్లింది. సొంత జిల్లాకు ఆపద వస్తే ముఖ్యమంత్రి ఈ రోజు వరకు పర్యటించలేదు. భరోసా కల్పించే నాయకుడి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. మావంతుగా జనసేన పార్టీ తరఫున పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు మందపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. పార్టీ డాక్టర్స్ సెల్ ఈ క్యాంపు ఏర్పాటు చేశారు. వైద్య సేవలతో పాటు మందులు కూడా అందించే విధంగా వైద్యులు ముందుకు వచ్చారు. పవన్ కళ్యాణ్ తరఫున నిత్యావసర వస్తువులు, కొంత మొత్తం ఆర్థిక సాయం కూడా అందిస్తున్నాం. ఇక్కడ జరుగుతున్న సేవా కార్యక్రమాలు చూసి అన్ని జిల్లాల నుంచి మా పార్టీ నాయకులు భరోసా కల్పించేందుకు ముందుకు వస్తున్నారు. ఎవరి వంతు వారు సాయం పంపుతున్నారు. పవన్ కళ్యాణ్ తరఫున దాతలందరికీ ధన్యవాదాలు. వరదలు ముంచెత్తిన సమయంలో అర్ధరాత్రి వేళ కూడా యువకులు, జనసైనికులు చాలా మంది ప్రాణాలు కాపాడారు. వారికి అభినందనలు తెలియచేస్తున్నాం. దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా ఈ స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టింది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్, పెదపూడి విజయ్ కుమార్, తాతంశెట్టి నాగేంద్ర, ముకరం చాంద్, సుంకర శ్రీనివాస్, డాక్టర్ బోనాసి వెంకట సుబ్బయ్య, మలిశెట్టి వెంకటరమణ, ఆకెపాటి సుభాషిణి, చెంగారి శివప్రసాద్, జనసేన డాక్టర్స్ సెల్ ఛైర్మన్ డాక్టర్ బొడ్డేపల్లి రఘు, వైస్ ఛైర్మన్ డాక్టర్ గౌతమ్ రాజ్, డాక్టర్ డి.రెడ్డిప్రసాద్, డాక్టర్ వి.రెడ్డి ప్రసాద్, డాక్టర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించిన జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు

బాపట్ల, (జనస్వరం) : బాపట్ల నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను, పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులను జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతు కష్టపడి పండించిన పంట ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతుంటే ఈ ప్రభుత్వము పట్టించుకోవడంలేదని, ఇంతవరకు ప్రభుత్వ అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని పంటపొలాలను పరిశీలించడం గానీ, నష్టపోయిన రైతులను ఓదార్చడం గానీ, వారికి తగిన సహాయం అందించడం గాని జరగలేదని, ఈ ప్రభుత్వానికి పబ్లిసిటీ మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదని, రైతు భరోసా కేంద్రాలు పేరుకే కానీ అవి ఏ విధంగానూ రైతులకు ఉపయోగకరంగా లేవని, సీఎం వైఎస్ జగన్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవటంలో పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెరిచి జరిగిన పంట నష్టానికి అంచనావేసి ఎకరానికి 30 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి, రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని నాణ్యతతో సంబంధం లేకుండా మద్దతు ధరకే కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



జనసేన పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ, జిల్లా కార్యదర్శి నక్కల వంశీకృష్ణ, గుంటూరు పట్టణ నాయకులు బాలు శిఖా, కొండూరు కిషోర్, సురేంద్ర, బాపట్ల జనసేన పార్టీ నాయకులు ఇమ్మడిశెట్టి మురళి కృష్ణ, గొగన ఆదిశేషు,ఆరమల్ల సుజిత్, కొట్ర మణికంఠ, బడే అంకమ్మరావు, కర్లపాలెం మండలం జనసేన పార్టీ నాయకులు మడసాని బాలాజీ, రాంబాబు, సింగారావు. శ్రీనివాస రావు, శ్రీనివాస రావు, చౌదరి, వెంకట రామారావు, తాంత్ర రాధాకృష్ణ, రైతులు, జనసైనికులు పాల్గొన్నారు.

# వరద ముంపు బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

ఆత్మకూరు, (జనస్వరం) : ఆత్మకూరు నియోజకవర్గంలో చేజర్ల మండలంలోని చేజర్ల, గొల్లపల్లి, చల్లపనాయుడుపల్లికి చెందిన ఎస్సీ కాలనీలలో, విద్యా నగర్ లోని ఎన్బీకేఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల (ఎన్నారై) ఆర్థిక సహకారంతో వరదల కారణంగా దెబ్బతిన్న 100 నిరుపేద కుటుంబాలకు బియ్యం బస్తాలు మరియు నిత్యావసర సరుకులను, ఆత్మకూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ వరదల వంటి ప్రకృతి వైపరీత్యాలు రావడం సహజమని కానీ వరదల కారణంగా ఏర్పడిన నష్టాన్ని నివారించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలియజేశారు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగానే కనీవినీ ఎరుగని రీతిలో ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలు నీటి ముంపుకు గురయ్యాయని తెలియజేశారు. వారికి పరిపాలన అంటే ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టి, లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి, నవరత్నాల పేరుతో ప్రజలకు పంచి, వైసీపీ యొక్క ఓటు బ్యాంకును సుస్థిరం చేసుకోవడమే అనుకుంటుంది. ఈ క్రమంలో ప్రజల పాలిట ఆధునిక దేవాలయాలైన సాగునీటి ప్రాజెక్టుల భద్రతను గాలికి వదిలేశారు. ఈ కారణంగా గత సంవత్సరం పులిచింతల ప్రాజెక్టు గేట్లు కొట్టుకొనిపోయి, అపారమైన ఆస్తి నష్టం సంభవించింది. ఈ సంవత్సరం కడప జిల్లాలో పింఛా ప్రాజెక్టు, అన్నమయ్య ప్రాజెక్టు పూర్తిగా కొట్టుకొనిపోయి అపారమైన ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయి. గత సంవత్సరం వచ్చిన వరదల కారణంగా సోమశిల ప్రాజెక్టు ముందుభాగంలో 40 అడుగుల గోతులు పడ్డ విషయం అందరికీ తెలిసిందే. ప్రాజెక్టు సేఫ్టీ రివ్యూ కమిటీ ఈ గోతులను సందర్శించి వీటికి వెంటనే మరమ్మతులు చేయకపోతే ప్రాజెక్టు ప్రధాన కట్టడానికి పెను ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ నివేదికను ప్రభుత్వం బుట్టదాఖలు చేశారు. ప్రజల ధన, మాన, ప్రాణాల భద్రతతో కూడుకున్న ఈ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ, ప్రాజెక్టు దెబ్బతిన్న ప్రాంతాలను వెంటనే మరమ్మతులు చేయాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. దున్నపోతు మీద వాన పడ్డ చందంగా ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదు. ఇదే విధంగా గత సంవత్సరం వచ్చిన వరదల కారణంగా కడప జిల్లాలో పింఛా ప్రాజెక్టు మరియు అన్నమయ్య ప్రాజెక్టు పాక్షికంగా దెబ్బతిన్న జరిగింది. వాటికి కూడా ఎటువంటి మరమ్మతుల చేయని కారణంగా, ఇటీవల వచ్చిన వరదల కారణంగా ఈ ప్రాజెక్టులు పూర్తిగా కొట్టుకొని పోవడం జరిగింది. నెల్లూరు జిల్లా వాసుల తలరాతలు బాగున్న కారణంగా సోమశిల జలాశయానికి ఎటువంటి ముప్పు వాటిల్లలేదు. జరగరాని పరిణామం జరిగి ఉంటే సుమారు రెండు లక్షల మంది ప్రాణాలకు ముప్పు వాటిల్లే ఉండేది. ఇవే కాకుండా వాల్టా చట్టం నిబంధనలకు వ్యతిరేకంగా యధేచ్ఛగా భారీ యంత్రాలతో పెన్నా నది గర్భంలో ఇసుకను తవ్వి వాటి రవాణా నిమిత్తం పెన్నా నది కరకట్టను ధ్వంసం చేయడం జరిగింది. భారీగా పెన్నా నది గర్భంలో ఏర్పడిన గుంటల కారణంగా పెన్నా నది ప్రవాహ దిశను మార్చుకుని బలహీనంగా ఉన్న కరకట్టల ద్వారా గ్రామాల్లోకి ప్రవేశించడంతో జరిగింది. తద్వారా నది పరివాహక ప్రాంత గ్రామాల్లో భారీ విధ్వంసం సంభవించింది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని దెబ్బతిన్న సోమశిల జలాశయానికి వెంటనే మరమ్మతులు చేయాలని నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక తవ్వకాలను ఆపాలని, దెబ్బతిన్న ప్రతి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని, పంట నష్టాలను అంచనావేసి, నష్టపోయిన ప్రతి అన్నదాతకు తగిన ఆర్థిక సహాయం అందించాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# పిఠాపురం భారత రాజ్యాంగ నిర్మాణ దినోత్సవ వేడుకలు

పిఠాపురం, (జనస్వరం) : తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని కందరాడ గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాణ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఇంఛార్జ్ పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకురాలు మాకినీడి శేషకుమారి నియోజక ప్రజలకు, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోజు భారత రాజ్యాంగ నిర్మాణం ఏర్పడిన రోజని, దేశ ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో గొప్పగా విలువలతో కూడిన భారత రాజ్యాంగాన్ని నిర్మించినందుకు, ప్రతి ఒక్కరూ మన దేశంలో పూర్తి స్వేచ్ఛ, స్వతంత్ర హక్కులతో జీవిస్తున్నారని, మన భారత రాజ్యాంగం, ప్రపంచ దేశాల్లోకెల్లా ఎంత పటిష్టమైందని, శక్తివంతమైనదిగా తీర్చిదిద్దిన డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ కు ఇవే మా జోహార్లు అని అన్నారు. ఈరోజు ఉదయమే ముందుగా కందరడ గ్రామంలోని పెద్దలు మాసా పెద పుద్రయ్య, వాకపల్లి సూర్య ప్రకాష్ కన్నా బత్తుల వెంకటరమణ, మాట్లాడ అనిల్ కుమార్, పల్లెటి అప్పారావు పవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విగ్రహాన్ని నీటితో కడిగి, శుభ్రంచేసి, సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి చీకట్ల శ్యామ్ కుమార్, రూరల్ అధ్యక్షురాలు తోలేటి శిరీష, కందరాడ ఎంపీటీసీ పిల్లా సునీత ( దినేష్), చిత్రాడ ఎంపీటీసీ దూలపల్లి రత్నం, రూరల్ ఉపాధ్యక్షులు వాకపల్లి సూర్య ప్రకాష్, ప్రధాన కార్యదర్శి అడపా శివరామకృష్ణ, ప్రచార కార్యదర్శి పెంకే జగదీష్, మండల కమిటీ సభ్యులు కొండపల్లి శివ, బుర్రా విజయ్, రామిశెట్టి సూరిబాబు, మోటూరి మహేష్, కందా సోమరాజు పుణ్య మంతుల సూర్యనారాయణమూర్తి,పట్టా శివ, దొడ్డి దుర్గాప్రసాద్, సూరడా శ్రీను, పంతడ దుర్గాప్రసాద్, సురేంద్ర,కర్రీ హరిబాబు, పులి వెంకట రమణ, సింగిరి మల్ల సురేష్, నాని, శివ, నాగు, పట్టా సూరిబాబు, కీర్తి నాగు, గుడాల విష్ణు, సిద్ది బుజ్జి, చింతల మధు, పల్ల సందీప్, వీర మహిళలు కేతినిడి గౌరీ నాగలక్ష్మి, వినుకొండ శిరీష, నవీన్, మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ మాకినీడి శేషకుమారి

పిఠాపురం, (జనస్వరం) : తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో చేబ్రోలు నాయకులు, జనసైనికులు అతి భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆ పార్వతీ పరమేశ్వరుల దీవెనలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ ముఖ్య అతిధులుగా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, పీఏసీ సభ్యులు పంతం నానాజీ, పిఠాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి, ప్రత్యేక ఆహ్వానితులుగా ముత్తా శశిధర్ కాకినాడ టౌన్ జనసేన పార్టీ ఇంఛార్జ్, తుమ్మల బాబు పెద్దాపురం నియోజకవర్గ ఇంఛార్జ్, పాఠం శెట్టి సూర్యచంద్ర జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్, వరుపుల తమ్మయ్య బాబు ప్రత్తిపాడు నియోజకవర్గం, రామచంద్రపురం ఇంఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు జరిగిన భారీ వన సమారాధన కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ వన సమారాధన కార్యక్రమం



గొల్లప్రోలు మండలం వెలుగు బంధ చేబ్రోలు గ్రామంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన ప్రముఖ జనసైనికులు నాయకులు ఓరుగంటి పెద్దకాపు, దమ్ము చిన్న, యాదాల ముత్తా రావు, ఆకుల శీను, పడాల సురేష్, పెద్దింటి శివ, ఖండవిల్లి మణికుమార్, ఎలుగుబంటి దొరబాబు, చేబ్రోలు జనసైనికులు. ఈ కార్యక్రమానికి పిఠాపురం రూరల్ మండలం, గొల్లప్రోలు మండలం, కొత్తపల్లి మండలం,పిఠాపురం టౌన్, గొల్లప్రోలు టౌన్ నుండి జనసేన నాయకులు కార్యకర్తలు, జనసైనికులు వీర మహిళలు భారీ సంఖ్యలో శేషుకుమారి వెంట ర్యాలీగా వెళ్లి ఈ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా చేబ్రోలు జనసైనికులు నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి : పోతిన మహేష్

**విజయవాడ, (జనస్వరం) :** నియోజక వర్గంలో జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతూ రాబోయే ఎలక్షన్ లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ అన్నారు. అందుకు డివిజన్ కమిటి లు పూర్తి స్థాయి లో నియమించాలని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నాదెండ్ల మనోహర్ సూచనలతో చిట్టినగర్‌లోని శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం ,చిట్టినగర్ లో 34, 35, 37, 46, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 56 డివిజన్ కమిటీలు ఏర్పాటుకై మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ పాల్గొని డివిజన్ నాయకులు ముఖ్య నాయకులతో చర్చలు జరిపారు. జనసేన నాయకులు ఆకులు కిరణ్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు.జనసేన ముఖ్య నాయకులు ప్రముఖ న్యాయవాదులు పిళ్ల శ్రీనివాసరావు, పిళ్ల రవీంద్ర, రాష్ట్ర చేనేత సంయుక్త కార్యదర్శి నెమల్ల సంజీవ రావు, ముఖ్య నాయకులు మైలవరపు కొండలరావు, స్టాలిన్, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్‌గా పోటీ చేసిన అభ్యర్థులు భత్తుల వెంకటేశ్వరరావు, షేక్ షర్మిల, ప్రదీప్ రాజ్, పిళ్ల శ్రీనివాసరావు, తాజ్ నోత్ మైనర్ బాబు, ఆలమూరు సాంబశివరావు, నగర కమిటీ సభ్యులు వెన్న శివ శంకర్, కమల సోమనాథం, షేక్ మోబిన్, శనివారపు శివ, కొర్ర గంజి వెంకటరమణ, మురళి కృష్ణ, బోట్ట సాయి, వసంత కుమార్, అమ్మ వారి ధార్మిక సేవ మండలి సభ్యులు పవన్ సాయి శర్మ, రాళ్ల పూడి గోవిందు, కూర్మా రావు, బుద్ధ ప్రసాద్, మరియు కార్యకర్తలు, డివిజన్లకు నాయకులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు సర్దార్ మరుపిళ్ళా చిట్టి 124వ జయంతి

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, పేదల పెన్నిధి, నిస్వార్థ ప్రజా నాయకుడు, కీర్తిశేషులు మరుపిళ్ళా చిట్టి 124వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం, సామాన్యుల సొంత ఇంటి కల సాకారం కోసం, నిరంతరం కృషి చేసిన ప్రజా నాయకుడని, పాల ప్రాజెక్ట్ ఏర్పాటు చేసేందుకు పెద్ద ఎత్తున భూములు విరాళం ఇచ్చారని, కానీ నేడు నాయకులు సమాజహితం. కోసం కాకుండా వ్యక్తిగత స్వార్థం కోసం ప్రభుత్వ భూములను ప్రైవేటు భూముల కబ్జాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అటువంటి భూకబ్జా నాయకులు కుట్రలను, కుతంత్రాలను గుర్తుంచుకొని తగిన గుణపాఠం చెప్పాలని అదేవిధంగా మరుపిళ్ళా చిట్టి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాన్నారు. బోబ్బూరి కొండలరావు, మూర్తి, ఖలీల్,మునవార్. సుల్తానా, పిర్ధోస్.సుల్తానా హరికృష్ణ, పొట్నూరి శ్రీనివాస్,పొట్నూరి ప్రసాద్, సతీష్, కోటేశ్వరరావు, సోము, మహేష్ పాల్గొన్నారు.





జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - **9642067900**

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl